





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 183 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 9 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 183 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 9 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# మార్కాపురంను జిల్లా చేస్తాం

## మార్కాపురంలో చంద్రబాబు పర్యటన
## మహిళా దినోత్సవ కార్యక్రమాలకు హాజరు
## అనంతరం స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం

పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం చంద్రబాబు మార్కాపురంలో పర్యటించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని వెల్లడించారు. మార్కాపురంను జిల్లా చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసినా, మార్కాపురంను ప్రకాశం జిల్లాలోనే ఉంచారు. ఇవాళ చంద్రబాబు కొత్త జిల్లాపై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇక పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు భర్తీ చేస్తామని, కష్టపడిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు నాయకుల పనితీరుపై నివేదికలు

వివరాలు 2లో..

## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు

- మార్కాపురంలో చంద్రబాబు పర్యటన
- మహిళా దినోత్సవం
- మార్కాపురంలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళల స్టాల్స్ ను సందర్శించిన అనంతరం

వివరాలు 2లో..

## మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి

- మహిళా దినోత్సవం
- ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజిలో మహిళా దినోత్సవ వేడుకలు
- హాజరైన మంత్రి నాదెండ్ల మనోహార్



పెన్ పవర్ డెస్క్:ఏలూరులో సీఆర్ఆర్ కాలేజిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ఏపీ పౌర సరఫరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న నాదెండ్ల మనోహర్ జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. మహిళల ఆర్థికాభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించి శాంతి భద్రతల విషయంలో

వివరాలు 2లో..

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు

### రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

- బీజేపీతో కలిసి పనిచేసే వారిని బహిష్కరిస్తామన్న రాహుల్ గాంధీ
- బాధ్యతలు నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని అడగకూడదన్న రాహుల్ గాంధీ
- గుజరాత్ ప్రజలు బీజేపీ 'బీ' టీంను కోరుకోవడం లేదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తన గుజరాత్ పర్యటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నాయకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీతో

వివరాలు 2లో..

## పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు



- పోసానిపై జనసేన నేత శంకర్ ఫిర్యాదు
- విజయవాడ భవానీపురం పీఎస్ లో కేసు నమోదు
- కోర్టులో హాజరుపరిచిన పోలీసులు


పెన్ పవర్ డెస్క్:నటుడు పోసాని కృష్ణమురళికి విజయవాడ కోర్టు ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్ పై పోసానిని కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడ తీసుకువచ్చిన భవానీపురం పోలీసులు

వివరాలు 2లో..

## ఏఎన్ యూ బీఎడ్ ప్రశ్నాపత్నం లీక్... పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

- బీఎడ్ మొదటి సెమిస్టర్ ప్రశ్నాపత్రం లీక్
- వెంటనే పరీక్షను రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు
- ముగ్గురు నిందితులు ఒడిశాకు చెందినవారిగా గుర్తింపు

వివరాలు 2లో..




## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

- క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ
- మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి
- మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ



పెన్ పవర్ డెస్క్:తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిం దని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో..

## 'యువత పోరు' పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

- కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్న వైసీపీ నేతలు
- ఈ నెల 12న 'యువత పోరు' పేరిట ధర్నా కార్యక్రమం
- కూటమి మోసాలను ఎండగడతామన్న వైవీ సుబ్బారెడ్డి

పెన్ పవర్ డెస్క్:ఎన్నికల హామీలను అమలు చేయ కుండా యువతను కూటమి ప్రభు త్వం మోసం చేస్తోందని వైసీపీ నేత లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతిపై చంద్రబాబు సర్కారు మాట తప్పిందని మండిపడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై

వివరాలు 2లో..




## ఢిల్లీ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త.. అర్హులైన వారికి నెలకు రూ.2,500

- అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ
- మహిళా సమృద్ధి యోజనను త్వరలో అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి
- మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్న రేఖా గుప్తా

పెన్ పవర్ డెస్క్:అర్హులైన మహిళలకు నెల కు రూ.2,500 ఆర్థిక సహాయం అందించే మహిళా సమృద్ధి యోజన పథకాన్ని త్వరలో అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా వెల్లడించారు. ఎన్నికల సమయంలో అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ హామీ ని త్వరలో నెరవేరుస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో

వివరాలు 2లో..




## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

- వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న
- కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి
- తొలుత ఓసారి పోస్టుమార్టం... ఏమీ తేలని వైనం
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు
- రంగన్న భార్య కోరిక మేరకు మరోసారి పోస్టుమార్టం
- కీలక అవయవాలు సేకరించిన ఫోరెన్సిక్ నిపుణులు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వాచ్ మన్ రంగన్న కొన్నిరోజుల కిందట మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే, పోలీసు దెబ్బల వల్లే రంగన్న మరణించాడంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రంగన్న భార్య కూడా భర్త మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో



## సౌత్‌లో బీజేపీకి సీట్లు తగ్గతాయనేది రీజనల్ పార్టీల ఫేక్ ప్రచారం

పెన్ పవర్ డెస్క్: సౌత్ ఇండియాలో బీజేపీకి సీట్లు తగ్గుతాయనేది కేవలం రీజినల్ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శని వారం (మార్చి 8) నిజామాబాద్ లో ఎంపీ ధర్మపురి అరవింద్

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# భారత్ ఆధీనంలోకి పీఓకే !

పాకిస్తాన్ ఇప్పుడో సమస్యల పుట్ట. ప్రజలకు మూడు పూటలా తిండి పెట్టే పరిస్థితి లేదు. కనీస అవసరాలు తీర్చే అవకాశాలు లేవు. ఇది సరిపోదన్నట్టుగా పాలు పోసి పెంచిన ఉగ్రవాదం ఆ దేశంపైనే తిరగబడుతున్న పరిస్థితి. అది కూడా సరిపోదన్నట్టుగా అణచివేస్తున్నారంటూ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు ప్రభుత్వంపై విరుచుకుపడున్నారు. మరే దేశానికైనా ఇన్ని సమస్యలుంటే పరిష్కారాల కోసం పాలకులు పని చేస్తారు. ఎలాగోలా ఆ కష్టాల నుంచి దేశాన్ని బటయపడేస్తారు. కానీ, పాకిస్తాన్ పాలకులకు మాత్రం దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా వాటన్నింటికీ ఒక్కటే సొల్యూషన్. అదే కశ్మీర్.! రాజకీయంగా పబ్బం గడుపుకోడానికి కశ్మీర్ అంశం వారికో అక్షయ పాత్రలా మారింది. ఇప్పుడు కూడా అదే చేసి ఇండియాతో చీవాట్లు తింది. మరో వైపు క్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగిస్తే కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. లండన్ పర్యటనలో ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆయన కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించడంపై విదేశాంగశాఖ మండిపడింది. తమ దేశంలో ఇలాంటి అరాచకాలు సహించేది లేదని ఖలిస్తాన్ వేర్పాటువాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించింది. లండన్ పర్యటనలో ఒకేసారి అటు ఖలిస్తాన్ వేర్పాటువాదులు , ఇటు కశ్మీర్ వేర్పాటువాదులకు ధీటైన సమాధానం ఇచ్చారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ . కశ్మీర్ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి దొంగిలించిన కశ్మీర్ భూభాగాన్ని తిరిగి ఇచ్చినప్పుడే ఈ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు.ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు జైశంకర్. అంతేకాకుండా అక్కడ అసెంబ్లీ ఎన్నికలను కూడా విజయవంతంగా ముగించినట్టు చెప్పారు. కశ్మీర్ ప్రజలకు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని అందించినట్టు ప్రకటించారు. జైశంకర్ పర్యటన సందర్భంగా లండన్‌లో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మళ్లీ రెచ్చిపోయారు. జైశంకర్ కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించారు. జైశంకర్ కారు ముందు భారత త్రివర్ణ పతాకాన్ని అవమానించారు. ఈ ఘటనపై విదేశాంగశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . భద్రతా లోపాలు బయటపడ్డాయిని , అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసంది.లండన్ లోని ఛాథమ్ హౌస్‌లో అధికారిక సమావేశాలు ముగించుకున్న జైశంకర్ బయటకు వచ్చారు. అదే సమయంలో ఖలిస్థానీ వాదులు అక్కడ ఆందోళన చేపట్టారు. ఖలిస్తాన్ జెండాలతో నిరసన తెలిపారు. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు దూసుకొచ్చాడు. అతడి చేతిలో భారత జాతీయ జెండా ఉండగా దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని పట్టుకున్నారు. ఖలిస్తాన్ అనుకూల వాదులను లండన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. శాంతియుత నిరసనలకు మాత్రమే తమ దేశం అనుమతిస్తుందని , హింసకు పాల్పడితే సహించేది లేదని ఖలిస్తాన్ వాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించిందిపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో కీలక చర్చ జరుగుతోంది. అప్పుడే ఆ దేశ మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం సారాంశం మన కశ్మీర్‌లో ప్రజల హక్కుల కోసం పాక్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందని చెప్పడం. అంతేకాదు, కశ్మీర్‌లో ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనీ.. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని తీర్మానం చేశారు. ఆ తీర్మానా న్ని ఆ దేశ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆ తీర్మానాన్ని అక్కడి విపక్షాలు బాయ్‌కాట్ చేశాయి. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ తీరుపై భారత ప్రతినిధి నిప్పులు చెరిగారు. గతేడాదే కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారనీ, కొత్తగా ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కశ్మీర్‌పై పనికి మాలిన ఆరోపణలు మానేసి పాకిస్తాన్ తన అంతర్గత సమస్యలపై ఫోకస్ పెట్టాలని గడ్డి పెట్టారు.కశ్మీర్‌పై పాకిస్తాన్ తీర్మానం విషయానికి వస్తే.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనేది దాని అసలు పాయింట్. కాని, అందులో అసలు పాయింటే లేదు. ఒక్కసారి చరిత్రలోకి వెళితే ఆ క్లారిటీ పాకిస్తాన్‌కు వస్తుంది. కశ్మీర్ ఒకప్పుడు స్వతంత్ర సంస్థానం. 1947లో బ్రిటిష్ పాలన ముగిశాక సంస్థానాలపై సర్వాధికారాలు వాటి ప్రభువుల చేతికి వచ్చాయి. భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత పూర్వపు సంస్థానాల్లో ఏది ఎటు చేరాలన్న ప్రశ్న వచ్చింది. తమ సంస్థానం భారత్, పాక్ రెండింట్లో ఏ దేశంలో కలిసేదీ నిర్ణయించే అధికారం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టు సంస్థానాధీశులకి ఇచ్చింది. ఆ ప్రకారం జమ్మూ కశ్మీర్ మహారాజు హరిసింగ్ నిర్ణయం చేసేలోపే పాకిస్తాన్ దుర్మార్గంగా దండెత్తించింది. జనావాసాలను కబళిస్తూ పాక్ సైన్యం శ్రీనగర్ దరిదాపులకు వచ్చేసింది. ఆ దశలో కశ్మీర్ మహారాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత్‌లో చట్టబద్ధంగా, యథావిధిగా విలీనం చేశారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడైతే భారత్‌లో విలీనమైందో, దాని ప్రాదేశిక సమగ్రతను రక్షించటం భారత ప్రభుత్వ బాధ్యతైంది. ఆ వెంటనే కశ్మీర్‌లోకి దూసుకొస్తున్న పాక్ సైన్యాన్ని అడ్డుకునేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగింది.పాకిస్తాన్ ఆక్రమించుకున్న ఒక్కో ప్రాంతాన్నీ సాధించుకుంటూ ఆర్మీ ముందుకు కదిలింది. మరికొన్ని రోజులు అదే పోరాటం జరిగితే ప్రస్తుతం పీవోకేగా చెబుతున్న ప్రాంతం అప్పుడే ఇండియాలో అంతర్భాగమై ఉండేది. కానీ, అలా జరగలేదు. ఆర్మీ జనరల్స్ వద్దన్నా వినకుండా సైనిక చర్యలను అర్ధాంతరంగా ఆపించేశారు నెహ్రూ. పాక్‌పై ఫిర్యాదు చేస్తూ ఐక్యరాజ్యసమితి గడప తొక్కారు. మహారాజు సంతకంతో ఖరారైపోయిన విలీనాన్ని స్వయంగా తానే తిరగదోడారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగాలంటూ దేశంలో మరే సంస్థానానికీ పెట్టని షరతు జమ్మూ కశ్మీర్ విషయంలో ఎవరూ అడక్కుండానే చొప్పించారు. ఆక్రమించిన ప్రాంతాలనుంచి పాకిస్తాన్ వైదొలిగాక ప్లెబిసైట్ జరిపించడానికి ఐక్యరాజ్యసమితి సైతం ఓకే చెప్పింది. అయితే, ఆ ప్రకారం వైదొలగడానికి పాకిస్తాన్ నిరాకరించింది. ఇలా మన కశ్మీర్ పాకిస్తాన్‌లో అంతర్భాగమై పడరానిపాట్లు పడుతోంది. ఇది ఎవరూ చెరిపేయలేని నిజం.నిజానికి.. మెజారిటీ ప్రజలు తమను భారత్‌లో విలీనం చేయాల్సిందిగా ఓటు వేస్తే పీవోకే భారత్‌లో కలిసి తీరాల్సిందే. అందుకు, సంబంధించిన రిజల్యూషన్ 1948లోనే ఆమోదం పొందింది. 1948లో అప్పటి ప్రధాని నెహ్రూ కశ్మీర్ సమస్యని ఐక్యరాజ్యసమితికి నివేదించడం వలన యూఎన్ ఈ రిజల్యూషన్‌ను అమోదించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో రెఫరెండం నిర్వహించి, ఓటింగ్ ఆధారంగా అక్కడి ప్రజలు ఎటు వైపు ఉండాలో నిర్ణయించు కుంటారనీ, దాని ప్రకారమే పీవోకే భవిష్యత్ నిర్ణయం జరుగుతుందనేది తీర్మానం సారాంశం. పీవోకేలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన తర్వాత భారత్ అధీనంలో ఉన్న కశ్మీర్ ప్రాంతంలో రెఫరెండం నిర్వహించాలని పేర్కొంది ఐక్యరాజ్యసమితి. కానీ అప్పట్లో రెఫరెండం నిర్వహించడానికి పాకిస్తాన్ నిరాకరించింది. ఐక్యరాజ్యసమితి జస్ట్ భారత కశ్మీర్‌లో మాత్రమే రెఫరెండం నిర్వహించాలని తీర్మానం చేసిందనీ, పీవోకేలో కాదని వాదించింది. వాస్తవం ఏంటంటే.. మొదట పాకిస్తాన్ తన అధీనంలో ఉన్న కశ్మీర్, గిల్గిట్ బాల్టిస్తాన్‌లలో రెఫరెండం నిర్వహించాలి. అది కూడా ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందం పర్యవేక్షణలోనే జరగాలి. కానీ, ఇప్పటి వరకూ అది జరగలేదు. ఎందుకంటే, రెఫరెండం నిర్వహిస్తే జరిగేదేంటో ఇస్లామాబాద్‌కు తెలుసు కాబట్టి. ఇవన్నీ తెలిసి కూడా పాకిస్తాన్ ప్రజలను మభ్యపెట్టేందుకు మన కశ్మీర్‌పై తీర్మానాలతో టైం వేస్ట్ చేస్తోంది. పాకిస్తాన్‌కు బుద్ధి రావాలంటే పీవోకేను సైనిక చర్యతో భారత్‌లో విలీనం చేయాలి. అప్పుడుకానీ ఇస్లామాబాద్ దారికిరాదు.

# మార్కాపురంను జిల్లా చేస్తాం

- మొదటి పేజీ తరువాయి
తెప్పించుకుంటున్నానని చంద్రబాబు వెల్లడించారు. అన్ని ఎన్నికల్లో మనం గెలిస్తే కార్యకర్తలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ గెలవడం ద్వారా రాష్ట్రంలో సుస్థిరపాలన వస్తుందని చెప్పారు. కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టూ పసుపు రంగేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. నాయకులు వెళ్లిపోవచ్చేమో కానీ కార్యకర్తలు ఒక్క అడుగు కూడా అటూ ఇటూ వేయరని అన్నారు. కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆలోచిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్పినా నిర్వహించడంలేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో మీటింగులు జరిపినా... కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తేనే ఆప్యాయత కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. మిమ్మల్ని కళ్లెదుట చూసుకుంటే మాట్లాడుతుంటే అనుబంధం పెరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కొందరు టీడీపీ నేతలు వైసీపీ వాళ్లతో లాలూచీ పడినట్టు తనకు తెలిసిందని, ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. తాను ఈ మాట చెబితే... వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారని... ఏం, మా వాళ్లు మీతో లాలూచీ పడాలా? అని ప్రశ్నించారు. ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా మేము? అంటూ నిలదీశారు.

## మహిళలు అత్యవసర పరిస్థితిలో 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి

- మొదటి పేజీ తరువాయి
రాజీ పడేది లేదు.... మీ వెంటే మేముంటాం అంటూ మంత్రి భరోసా ఇచ్చారు. “వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలో కోటి మందికి పైగా మహిళలకు దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తాం. ఇప్పటికే 96.40 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో నాణ్యమైన బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాం. పార్లమెంట్ లో ప్రవేశపెట్టబోయే మహిళల అక్రమ రవాణా నిరోధక బిల్లుకు పూర్తిగా మద్దత్తిస్తాం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతోపాటు మహిళలలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం” అని నాదెండ్ల వివరించారు.
కాగా, ఈ కార్యక్రమంలో తొలుత రూ.131.82 కోట్ల చెక్కును మంత్రి డ్వాక్రా సంఘాల
మహిళలకు అందజేశారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ యూ బీఎడ్ ప్రశ్నాపత్నం లీక్...
## పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

**పెన్ పవర్ డెస్క్:**ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో నిన్న ప్రశ్నాపత్రం లీక్ కావడం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ బయటికొచ్చింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించి, పరీక్షను రద్దు చేశారు.
కాగా, ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పేపర్ లీక్ తో సంబంధం ఉందని భావిస్తున్న ముగ్గురు నిందితులును అదుపులోకి తీసుకున్నారు. వీరు ముగ్గురు ఒడిశాకు చెందినవారిగా గుర్తించారు.

## సౌత్‌లో బీజేపీకి సీట్లు తగ్గతాయనేది రీజనల్ పార్టీల ఫేక్ ప్రచారం

- మొదటి పేజీ తరువాయి
మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్?కు వెళ్లలేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్?కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్?లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్?లో వద్దని.. బోధన్?లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## ‘యువత పోరు’ పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

- మొదటి పేజీ తరువాయి
పోరాడేందుకు ‘యువత పోరు’ పేరిట కార్యాచరణ రూపొందించారు. ‘యువత పోరు’ పోస్టర్ ను వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి నేడు ఆవిష్కరించారు.తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... మార్చి 12న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ‘యువత పోరు’లో భాగంగా ధర్నాలు చేపడతామని వెల్లడించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పారు. జగన్ 17 వైద్య కళాశాలలను తీసుకువచ్చారని, అప్పట్లోనే 5 కాలేజీలు ప్రారంభించారని వైవీ సుబ్బారెడ్డి వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ మోసాలను బయటపెడుతూ ‘యువత పోరు’ను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి కూడా పాల్గొన్నారు.

## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు

- మొదటి పేజీ తరువాయి
మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజవుతుందని హెచ్చరించారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సంపాదించకపోతే పురుషులు చులకనగా చూస్తారని అన్నారు. ఈ ఏడాదిలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేస్తామని చెప్పారు. ఆడబిడ్డలు సంపాదించేందుకే డ్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించామని వెల్లడించారు. ఖఇక, తాను రాజకీయాల్లో ఉండడం వల్ల డబ్బు సంపాదించలేకపోయానని... తన అర్ధాంగి భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇంట్లో నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు అని చంద్రబాబు గర్వంగా చెప్పారు.

**పోలీస్ ‘శక్తి’ యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన ‘శక్తి’ యాప్ ను ఆవిష్కరించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేలా చేనేత రథాన్ని ప్రారంభించారు. ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని కూడా చంద్రబాబు ప్రారంభించారు.

## పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

- మొదటి పేజీ తరువాయి
ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పోసానికి రిమాండ్ విధించారు. జనసేన నేత శంకర్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ లో పోసానిపై కేసు నమోదైంది. కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా, పోసాని న్యాయమూర్తి ఎదుట తన గోడు వెళ్లబోసుకున్నారు. తనపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. ఇంచుమించు ఒకే అంశంపై కేసులు పెట్టి అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారని పేర్కొన్నారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని న్యాయమూర్తికి వివరించారు. కాగా, రిమాండ్ విధించిన నేపథ్యంలో, పోసానిని మళ్లీ కర్నూలు జిల్లా జైలుకు తరలించనున్నారు.

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి
కలిసి పనిచేసే వారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ ప్రజలు బీజేపీ ‘బీ’ టీంను కోరుకోవడం లేదని, సరైన ప్రత్యర్థి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

## ముగిసిన రంగన్న మృతదేహానికి రీపోస్టుమార్టం

- మొదటి పేజీ తరువాయి
ఆయన మృతదేహానికి రీపోస్టుమార్టం చేశారు. పులివెందులలో రంగన్న మృతదేహానికి 4 గంటల పాటు రీ పోస్టుమార్టం నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణులు రంగన్న మృతదేహం నుంచి పలు అవయవాలు సేకరించారు. ఆ అవయవాలను భద్రపరిచి పరీక్షల కోసం తరలించారు. సిట్ , రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో వైద్యులు ఈ రీ పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహించారు.
వివేకా హత్య కేసులో అత్యంత కీలక సాక్షి కావడంతో రంగన్న మృతి చెందగానే తొలుత ఓసారి పోస్టుమార్టం నిర్వహించారు. అందులో ఏమీ తేలలేదు. కానీ, ప్రభుత్వ పెద్దలు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో రీ పోస్టుమార్టం చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు.

## ఢిల్లీ మహిళలకు బీజేపీ ప్రభుత్వం శుభవార్త.. అర్హులైన వారికి నెలకు రూ.2,500

- మొదటి పేజీ తరువాయి
హామీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సహాయం పథకాన్ని ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ పథకం అమలు పర్యవేక్షణకు తన నేతృత్వంలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీలో ఆశిష్ సూద్, పర్వేశ్ శర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు ఉన్నట్లు చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదుకు ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని ఆమె తెలిపారు.

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం

- మొదటి పేజీ తరువాయి
బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు. ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 133 కేసుల పరిష్కారం



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

గిద్దలూరు కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ శనివారంనిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ప్రిసైడింగ్ ఆఫీసర్ వ్యవహరించగా, న్యాయవాదులుగా జి .ఆనంద్ కుమార్, ఎం .పిచ్చయ్య బెంచ్ మెంబర్లుగా వ్యవహరించారు. మొత్తము 133 కేసులు పరిష్కరింపబడ్డాయి. 23 సివిల్ కేసులకు 64 లక్షల 51వేల 141 రూపాయలు ,27 క్రిమినల్ కేసులకు 21 లక్షల 60 వేల రూపాయలు ,76 ఎక్సైజ్ కేసులకు 4 లక్షల 75,710 రూపాయలు,5 టెలిఫోన్ పి ఎల్ సి కేసులకు 2300 రూపాయలు, రెగ్యులర్ పి ఎల్ సి కేసులు 2 పరిష్కరించబడినవి. మొత్తము 90 లక్షల 89 వేల 151 రూపాయి పరిహారముగా అందినది.

పెన్ పవర్
ప్రకాశం

- మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తోంది
- ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం
- వ్యాపారాల్లో రాణించేందుకు 24 సంస్థలతో ఒప్పందాలు.. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం
- ఆడబిడ్డలకు పెట్టుబడిలో 45% రాయితీలిస్తాం...మహిళల గౌరవాన్ని మరింత పెంచుతాం
- మహిళల రక్షణ కోసం శక్తి యాప్ తెచ్చాం
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు
- ఇకపై ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికాన్పులైనా ప్రసూతి సెలవులు
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మార్కాపురంలో మహిళలతో సీఎం ముఖాముఖి
- మార్కాపురం జిల్లా ఏర్పాటుకు చర్యలు



# మహిళల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం

**– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, మార్కాపురం పెన్ పవర్ మార్చి 08**

ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, పెట్టుబడుల్లో ఆడబిడ్డలకు 45 శాతం రాయితీలు కల్పిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తీసుకొచ్చామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. మహిళలు అడిగిన ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమానికి భార్గవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళలు అడిగిన ప్రశ్నలు, సీఎం చంద్రబాబు చెప్పిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి.

**యాంకర్ ప్రశ్న :** లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలన్న మీ విజన్ గురించి వివరించండి.

**సీఎం సమాధానం :** ముందుగా నా ఆడబిడ్డలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 25 ఏళ్ల క్రితం నేను డ్వాక్రా, మెప్మా వ్యవస్థలను ప్రారంభించాను. ఈ రెండూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డాయి. ఈఏడాది డ్వాక్రా, మెప్మా సంఘాలు బ్యాంకుల నుంచి రూ. 35 వేల కోట్ల రుణాలు తీసుకున్నాయి. %ంశ్రీఈఖ% ప్లాట్ ఫాం మీద 4 గిన్నీస్ అవార్డులు వచ్చాయి. 10 రోజుల్లో రూ. 5 కోట్ల టర్నోవర్ చేశారు. అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సరైన ఫ్లాట్ ఫామ్ చూసుకుని మీరు తయారుచేసే వస్తువులను అమ్మగలిగితే మంచి లాభాలు ఆర్జించవచ్చు. టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించవచ్చు. ఇక్కడ సెల్ ఫోన్లు లేని ఆడబిడ్డలు లేరు.

**యాంకర్ ప్రశ్న:** మిమ్మల్ని జీవితంలో ప్రభావితం చేసిన మహిళలు ఎవరు?

**సీఎం సమాధానం :** మహిళలు స్ఫూర్తి ప్రదాతలు . మొదట్లో నా భార్యకు వ్యాపారం చేయడం తెలీదు. పైగా ఆవిడ ఎన్టీఆర్ కుమార్తె కావడంతో తనకు ఆ అవసరం కూడా రాలేదు. నేను 1994లో కుటుంబం కోసం చిన్న బిజినెస్ మొదలుపెట్టాను. రాజకీయాల్లో బిజీ అవుతుండటంతో నా భార్యను వ్యాపారం చూసుకోమంటే తను మొదట్లో తిరస్కరించింది. తర్వాత ఒప్పుకుంది. సాధారణ మహిళ హెరిటేజ్ వ్యవహారాలు చూసుకుంటూ మరోవైపు లోకేష్ ను చదివించింది. అక్కడితో ఆగలేదు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నేను ఆమె అంతలా అవుతుందని నేను ఊహించలేదు. నా అవసరాలకు డబ్బు ఇచ్చే స్థాయికి ఎదిగిన నా భార్య భువనేశ్వరిని ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**యాంకర్ ప్రశ్న:** మీ తల్లి గారి విషయంలో మిమ్మల్ని బాగా ప్రభావితం చేసిన సంఘటన ఈ సందర్భంగా పంచుకోగలరా?

**సీఎం సమాధానం :** మాది వ్యవసాయ కుటుంబం. మా తల్లి కుటుంబం కోసం ఎంతో కష్టపడింది. చంద్రగిరిలో చదువుకోసం నేను 6 కిలోమీటర్లు నడిచి వెళ్లేవాణ్ణి. తెల్లవారుజామునే లేచి వంట చేసేది. ఉదయం ఆరున్నరకల్లా ఆమె మాకు క్యారేజీ కట్టేసేది. బయట పొయ్యిమీద వంట చేయడంతో ఆ పొగకు తల్లి ఇబ్బంది పడటం, ఆమె కంట కన్నీళ్లు రావడం నాకు ఇంకా గుర్తే. . నా తల్లి పడిన కష్టం ఏ తల్లీ పడకూడదని దీపం పథకం తెచ్చాను. ఉచితంగా

తరువాయి 5లో..

# మహిళలకు ఆస్తి హక్కులో సమాన భాగం కల్పించింది తెలుగుదేశం పార్టీ

## డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు దే

## మహిళా సాధికారతకు కృషి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 8:**

మహిళలకు ఆస్తి హక్కులు సగభాగం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతి అని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.పట్టణ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి మహిళలందరూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం, గమనం లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సమానత్వం కోసం సాధికారత కోసం హక్కుల పరిరక్షణ కోసం ఆది నుంచి కృషి చేస్తుంది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించారని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి మహిళలు రుణాలు ఇప్పించి వారి ఆర్థికంగా నిలదొక్కునేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళల కోసం పథకాల ప్రవేశపెట్టిందని దీపం పథకం ద్వారా మహిళకు ఉచితంగా మూడు సిలిండర్లు అందజేస్తున్నామని, బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో 15000 తల్లికి వందనం పేరుతో జమ చేసేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. గతంలో ఎన్టీఆర్ పెన్షన్ల రూపంలో వితంతువులకు మహిళలకు 70 రూపాయలు పెన్షన్ అందజేస్తే నేడు అదే పెన్షన్ 4000 రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని, అదేవిధంగా గతంలో ఒంటరి మహిళ పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళా దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని బిసి, ఈడబ్ల్యూఎస్ కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టు మిషన్ అందజేయాలని నిర్ణయించిందని, గతంలో తాము కూడా మహిళల కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసి కుట్టు శిక్షణ నేర్పించి, సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశామని గుర్తు చేశారు. ముందుగా పురపాలక సంఘంలో డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన మహిళలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి, వారి వ్యాపారం అభివృద్ధికి ఎప్పటికీ తన సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే డ్వాక్రా గ్రూప్ సభ్యులకు భరోసా ఇచ్చారు. కందుకూరు పట్టణంలోని 279 స్వయం సహాయక సంఘాల గ్రూపుల సభ్యులకు సంబంధించి 15.2 కోట్ల రూపాయల చెక్కులను కందుకూరు మండలంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 45 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 5.26 కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో సేవలందిస్తున్న మహిళలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, సేర్ప్ ఏరియా కోఆర్డినేటర్ సింహాద్రి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, మురారి శెట్టి సుధీర్, చుండూరి శ్రీను డ్వాక్రా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.








# రోడ్డును కమ్మేసిన చిల్ల చెట్లు..

# రాకపోకలకు ఇక్కట్లు



**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 8**

మండలంలోని శాఖవరం గ్రామం నుండి కొండ సముద్రం వెళ్లే రోడ్డంతా చిల్లచెట్లు కమ్మేశాయి. దీంతో రాకపోకలకు వాహన దారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్టు మూసుకుపోయి వాహన దారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అసలే రోడ్డు మొత్తం ఎక్కువ మలుపులు. మలుపులకు తోడు రోడ్డుపై సగానికి పైగా చిల్ల చెట్లు కమ్మేయడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రులైతే ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ రోడ్డు ప్రయాణం సౌకర్యం అయినప్పటికీ, ప్రస్తుతం తీవ్ర అసౌకర్యం కలుగుతుందని పలువురు చెబుతున్నారు. కనీసం మోటార్ సైకిళ్ళు కూడా నడవడానికి వీలు లేకుండా రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు అల్లుకు పోయాయి. సంబంధిత అధికారులు స్పందించి చిల్ల చెట్లు తొలగించి రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు, అక్కడ ప్రజలు కోరుతున్నారు.

## కోర్టు ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం గిద్దలూరు కోర్టు ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యవస్థ లో స్త్రీలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని వారు కుటుంబంలోనూ , విధి నిర్వహణలోను బాధ్యతలను బ్యాలెన్స్ చేసుకుంటూ విజయ పందాలో కొనసాగుతున్నారని, వారికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, బావి తరాలను క్రమశిక్షణతో తీర్చిదిద్దాలన్నారు. శారీరకముగా స్త్రీలు బలహీనులైనందున ,వారి హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం వివిధ చట్టములను రూపొందించారని, వాటి ద్వారా స్త్రీలకు సాధికారతను కల్పించారన్నారు .ప్రతి రంగంలోను స్త్రీలు దిగ్విజయంగా సాగిపోతున్నారని,పుట్టినింట, మెట్టినింట బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలని అన్నారు.కుటుంబ సభ్యుల మధ్య సక్యతను ఏర్పచడంలో స్త్రీలు ప్రముఖ పాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.శేష శయనా రెడ్డి,సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, కే. హిమ శేఖర్ రెడ్డి, ఎస్.వి. నాగేంద్రబాబు ,సిహెచ్ పోలయ్య, వల్లెల. వెంకట్రాంరెడ్డి, జూనియర్ న్యాయవాదులు ఎం.పిచ్చయ్య ,బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం. రంగారెడ్డి, జే .రంగమ్మోహన్, బి.రాజ్ కుమార్ నాయక్ ,బి. సంధ్యారాణి,ఎన్. అహల్య,కె. విక్రమాదిత్య రెడ్డి ,చందాని భాష,జి. ఆనంద్ కుమార్,ఎంఎస్. రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదన్ రావు, ప్రజలు పాల్గొన్నారు.

## పొదిలిలో వినియోగదారుల రక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 8**

పొదిలిలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి వినియోగదారుల రక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణ శివారులోని ఎస్ వి గార్డెన్స్ లో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళల యొక్క ప్రాముఖ్యతను, సమాజంలో మహిళకు ఉన్న గౌరవ మర్యాదలను వివరించారు ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ధర్నా శ్రీ రామారావు, ఉపాధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి షకీలా, కేజీబీవీ ప్రిన్సిపాల్ అనురాధ, అసిఫా తదితర మహిళలను శాలువలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు జిబి షా, హబీబుల్లా బే గ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ 6,81,315




**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 8**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 6,81,315 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 2,298 భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా 1,64,965 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. రూమ్ అద్దెలు 29,910 వచ్చింది. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చరిత్ర నుండి ఉద్దేశపూర్వకంగా మార్పులు, చేర్పులు చేశారు??

**భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను వక్రీకరించారు**
**మహోన్నతులను మరిచారు**
**ఆంగ్లేయుల చరిత్ర ముస్లీం దండ యాత్రల ను గొప్పగా చిత్రీకరించారు**
**భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్**

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**



చవ్వాకు తొమ్మిదవ సిక్కు గురువు శిరచ్ఛేదం, ఆయన కుమారులను చంపడం, గురు గోవింద్ సింగ్ జీ కుమారులను చంపడం వంటి వాస్తవ చరిత్రతో కూడిన సీక్వెల్ మనకు అవసరం.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణానికి ఎలా ప్రతీకారం తీర్చుకున్నారో మీకు తెలుసా? ఛత్రపతి శంభాజీ మహారాజ్ క్రూరంగా ఉరితీయబడిన తర్వాత, ఔరంగజేబు కమాండర్ జుల్ఫికర్ ఖాన్ రాయ్‌గఢ్‌ను స్వాధీనం చేసుకుని యేసుబాయి (సంభాజీ భార్య) మరియు అతని కుమారుడిని జైలులో పెట్టాడు. కానీ ప్రతీకార జ్వాల అప్పటికే రాజుకుంది. శంభాజీ తమ్ముడు రాజారాం మహారాజ్ కొత్త ఛత్రపతిగా లేచాడు. శంభాజీ మహారాజ్‌ను ఉరితీయడానికి ముందు 40 రోజులు హింసించబడ్డాడు. మరాఠాలు కోపోద్రిక్తులయ్యారు. అన్ని విభేదాలు మాయమయ్యాయి. వారు ఒకే లక్ష్యంతో ఐక్యమయ్యారు – ఔరంగజేబు వినాశనం. మొఘల్ సామ్రాజ్యాన్ని తుఫాను తాకబోతుంది. సంగమేశ్వర్ వద్ద, ఛత్రపతి శంభాజీ మరియు 200 మంది యోధులు ముఖర్రం ఖాన్ నేతృత్వంలోని 10,000 మంది మొఘల్ సైనికులతో పోరాడారు. వారిలో మల్హోజీ ఘోర్పడే కూడా ఉన్నారు, అతను చివరి శ్వాస వరకు పోరాడాడు. అతని కుమారుడు శాంతాజీ ఘోర్పడే ప్రతీకారం తీర్చుకుని ఔరంగజేబు జీవితాన్ని సజీవ నరకంగా మార్చాడు. ధనాజీ జాదవ్‌తో కలిసి శాంతాజీ, ఔరంగజేబు శంభాజీని ఉరితీసిన తులాపూర్ వద్ద ఆకస్మిక దాడికి నాయకత్వం వహించాడు. లక్షలాది మంది సైనికులతో ఉన్న ఔరంగజేబు, కేవలం 2,000 మంది మరాఠాలు సింహాల మాదిరిగా తన శిబిరంపైకి చొరబడినప్పుడు షాక్ అయ్యాడు. మరాఠాలు మొఘల్ సైన్యాన్ని నిర్దాక్షిణ్యంగా నరికివేశారు. మొఘల్ చరిత్రకారుడు కాఫీ ఖాన్ ఇలా వ్రాశాడు, “తులాపూర్ తర్వాత, మొఘలులు శాంతాజీ పేరు విని వణికిపోయారు. సైనికులు చంపబడ్డారు లేదా పట్టుబడ్డారు. అతని పేరు మొఘల్ దళాలను గందరగోళంలోకి నెట్టింది.”

ఔరంగజేబు శిబిరంలో భయాందోళనలు వ్యాపించాయి. మొఘల్ సైనికులు “హుజూర్, మరాఠాలు ఇక్కడ ఉన్నారు!” అని అరిచారు. మొఘలులు ఔరంగజేబును రక్షించడానికి ప్రయత్నిస్తుండగా, మరాఠాలు వారిని నరికివేస్తున్నారు. ఔరంగజేబు తన ప్రాణాలను కాపాడుకోవడానికి పారిపోయాడు, కానీ అతని సామ్రాజ్య ప్రతిష్ట శాశ్వతంగా దెబ్బతింది. మరాఠాలు ఔరంగజేబు రాజ గుడారం నుండి రెండు బంగారు ఫినియల్స్‌ను స్వాధీనం చేసుకుని విజయంతో సింహగఢ్‌కు తిరిగి వచ్చారు. మరుసటి రోజు ఉదయం, ఔరంగజేబు వేలాది మంది చనిపోయిన మొఘల్ సైనికులను చూసి, “ఓ అల్లాహ్! ఈ మరాఠాలు ఎప్పుడూ అలసిపోరు, లొంగిపోరు. వారిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తూ మనం నశిస్తే ఏమి జరుగుతుంది?” అని గొణుక్కున్నాడు. రెండు రోజుల తర్వాత, శాంతాజీ రాయ్‌గఢ్ కోటపై దాడి చేశాడు. యేసుబాయిని బంధించిన మొఘల్ కమాండర్ జుల్ఫికర్ ఖాన్‌ను చుట్టుముట్టారు. మరాఠాలు కోటపైకి చొరబడి, మొఘల్ సైన్యాన్ని ఊచకోత కోసి, వారి సంపదలు, గుర్రాలు , ఏనుగులను స్వాధీనం చేసుకుని, పన్హాలాకు తీసుకెళ్లారు. మరాఠాలు మొఘలులను ఎక్కడ చూసినా, వాటిని గడ్డిలాగా నరికివేశారు. ఇప్పుడు ముకర్రం ఖాన్ వంతు వచ్చింది – సంభాజీ మహారాజ్‌ను మోసం చేసి బంధించిన వ్యక్తి. ఔరంగజేబు అతనికి 50,000 రూపాయలు బహుమతిగా ఇచ్చి, కొల్హాపూర్ , కొంకణ్ గవర్నర్‌గా నియమించాడు. మరాఠాలు ముకర్రం ఖాన్ బ్రతకనని ప్రమాణం చేశారు. డిసెంబర్ 1689లో, శాంతాజీ ఘోర్పడే ముకర్రం ఖాన్ భారీ సైన్యాన్ని చుట్టుముట్టి దారుణమైన హత్యాకాండను ప్రారంభించాడు. శాంతాజీ స్వయంగా అతన్ని వెంబడించి, అతనిని ముక్కలు ముక్కలుగా నరికి, అడవిలో చనిపోయేలా చేశాడు. ముకర్రం ఖాన్ మరణంతో, మరాఠాలు ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను దారుణంగా ఉరితీసినందుకు ప్రతీకారం తీర్చుకున్నారు. 1691లో, ఛత్రపతి రాజారాం మహారాజ్ శాంతాజీని మరాఠా సామ్రాజ్య సైన్యాధ్యక్షుడిగా ప్రకటించారు. శాంతాజీ సమయం వృధా చేయలేదు. 15,000%--%20,000 మంది మరాఠా యోధులతో, అతను మొఘల్ భూభాగాలపై దాడి చేసి, కర్ణాటక , అంతకు మించి కాషాయ జెండాను ఎగురవేశాడు. ఇప్పుడు సహ్యాద్రిలో దాక్కున్న పిరికివాడైన ఔరంగజేబు కుక్కలా 27 సంవత్సరాలు పారిపోయాడు. 27 సంవత్సరాలు, మరాఠాలు అతన్ని పరారీలో ఉంచారు. అవమానం , నిరంతర ఓటమితో విలవిలలాడిన పిరికివాడు ఔరంగజేబు చివరకు మహారాష్ట్రలో దారుణమైన మరణం పొందాడు – అతను జయించలేకపోయిన భూమి ఇది. ఇది నిరంకుశుల విధి. నేడు, కొంతమంది ఈ ఓడిపోయిన పిరికివాడిని కీర్తిస్తున్నారు?. ఛత్రపతి శంభాజీ మహారాజ్ వృధాగా మరణించలేదని గుర్తుంచుకోండి. మరాఠాలు మొఘలులను బద్దలు కొట్టారు, హిందవి స్వరాజ్యం స్థిరంగా నిలిచింది. ఇది మీ చరిత్ర. దీన్ని ఎప్పటికీ మర్చిపోకండి నిజంగా ఒక ప్రారంభ చరిత్ర, దురదృష్టవశాత్తు ఇది మన విద్యా పాఠ్యాంశాల్లో ఎప్పుడూ చోటు సంపాదించలేదు. ప్రతి నిజమైన భారతీయుడికి బాగా తెలిసిన కారణం. హైలైట్ చేయబడిన భాగం నిజంగా ఈ దేశానికి శాపం నకిలీ లౌకికవాదులు లౌకికవాదం పేరుతో దీనికి మద్దతు ఇస్తారని అప్పిశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు.

# జగనన్న రాఖీ రుణం తీర్చుకుంటాం



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 8**

అక్క చెల్లెమ్మల,ఆడపడుచుల రక్షణ జగనన్న పాలనలోనే జరిగిందని,మహిళలకు గౌరవం ,పథకాలు పదవులు దక్కాయని, జగనన్నను మళ్ళి ముఖ్యమంత్రిని చేసి జగనన్న రాఖీరుణం తీర్చుకుంటామని వైసిపి మహిళ ప్రజాప్రతినిధులు అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైయస్సార్ సిపి కార్యలయంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మహిళా ప్రజాప్రతినిదులను నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళావిభాగం అధ్యక్షురాలు పల్లె సరళా మాట్లాడుతు రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన మహిళలకు దిశ అనే చట్టం ద్వారా రక్షణ కవచాన్ని జగనన్న ప్రభుత్వం కల్పించిందని,ప్రభుత్వం అమలు చేసిన ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేసి గౌరవించిందని అన్నారు.విద్యార్థుల తల్లులకు అండగా అమ్మఒడి, మహిళల పేరిట జగనన్నకాలని ఇండ్లు, చేయూత, ఆసరా, ఈబిసినేస్తం, డ్వాక్రా మహిళలకు సున్నవడ్డి పథకం,ఇలా అనేక పథకాలతో మహిళల అభివృద్దికి జగనన్న ప్రభుత్వం పెద్దపీతావేసిందని అన్నారు.సర్పంచ్ ఏకుల పద్మజ మాట్లాడుతు మహిళల బద్రత,మహిళాభ్యుదయం లక్ష్యంగా పరిపాలన సాగిందని,మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా గుర్తింపు ఇచ్చారని అన్నారు.నేడు మహిళల రక్షణను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు.సర్పంచ్ రామవత్ అరుణాబాయి మాట్లాడుతు మహిళలు ఇంటికే పరిమితం కాదని ఆర్ధికంగా నిలబడి,రాజకీయంగా సేవ చేసేందుకు ముందుకు రావాలని జగనన్న మహిళలకు అవకాశం కల్పించారని,నేడు మహిళలకు పథకాలు అందిస్తామని కూటమి ప్రభుత్వం మోసం చేసిందని,ఆడబిడ్డనిధి దగగామారిందని,తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సులహామీలు అమలు కాలేదన్నారు.వేదికల మీదా మహిళలపై ప్రశంసలు కురిపిస్తు మహిళాలోకాన్ని మోసం చేయడం తగదన్నారు.ఈకార్యక్రమంలొ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, యంపిపి దొంతకిరణ్ గౌడ్ , కొప్పర్తిఓబుల్ రెడ్డి,యర్రంరెడ్డివెంకటేశ్వరరెడ్డి,మహిళా సర్పంచ్‌లు వాడాలపద్మ, గార్లపాటిశారమ్మ, పబ్బిశెట్టిమంజుల, తదితరులు పాల్గోన్నారు.



# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 8**




నేటి పోటి ప్రపంచంలో జీవన పోరాటంలొ మహిళలు పురుషులతో సమానంగా ప్రతిరంగంలో ముందంజలో రాణిస్తున్నారని,మరింత ఆత్మవిశ్వాసంతో మహిళలు విజయమే లక్ష్యం చేసుకోవాలని రెయిన్బో హైస్కూల్ ప్రిన్సిపాల్ నిఖిలాకిరణ్ గౌడ్ అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విధ్యార్ధినిగా చదువులో రాణించి,యువతిగా మారి వివాహవ్యవస్థలో కుటుంభ బాధ్యతలు మోస్తున్న మహిళలల పాత్ర ఎంతో విలువైనదని అన్నారు.మహిళలు ఎక్కువగా ఉపాధ్యాయ రంగంవైపు ఉంటారని వారు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం విధ్యార్థుల అదృష్టమని అన్నారు.నేడు మహిళలు అనేక రంగాలలో సాధించిన గోప్ప విజయాలకు గుర్తుగా మహిళాదినోత్సవం జరుపుకోవడం ఆనావాయితని ,వారి స్ఫూర్తిని మహిళాలోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.యంపిపి దొంతకిరణ్ గౌడ్ మాట్లాడుతు స్త్రీలేనిదే మానవజాతి మనుగడ లేదని,తల్లిగా చెల్లిగా మహిళలు పోషించే పాత్ర బ్రహ్మకు మరో రూపమని అన్నారు.అనంతరం మహిళాఉపాధ్యాయులకు కేక్ కట్ చేసి బహుమతులను అందజేసారు.కార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.

## వెలుగు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 8**

స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా మండలంలోని వివిద గ్రామాలనుండి వచ్చిన పొదుపు మహిళలకు ఆట,పాటలు పోటీలు నిర్వహించారు . డి ఆర్ డి ఎ ఏరియా కో ఆర్డినేటర్ కె సింహాద్రి రావు చేతుల మీదుగా మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ పొదుపు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాదించాలని,ప్రతి మహిళ తన కుటుంబంలో ప్రతివక్కరూ విద్యావంతులుగా అయ్యేటట్టు కృషిచేసినప్పుడే ఆర్థిక సుస్థిరత సాధించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి లు తిరుమల,మేరి , కుమారి,అకౌంటెంట్ సోని విఒఎ లు పోల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8**

కాశి రెడ్డి నాయన ఆశ్రమంలో మహిళా దినోత్సవం సందర్భంగా మంగళ లక్ష్మీ ప్రసన్న నిభారతీయ జనతా పార్టీనాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఎస్ నారాయణరెడ్డి, పి హనుమంత్ రెడ్డి మరియు బిజెపి నాయకులు సంతోష్, సత్యం, నరసింహులు పాల్గొన్నారు.

అప్పిశెట్టి ఉదయ శంకర్ మాట్లాడుతూ
స్త్రీ లేకపోతే జననం లేదు
స్త్రీ లేకపోతే గమనం లేదు
స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు
స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు
కంటిపాపల కాపాడే స్త్రీ మూర్తికి భారతీయ జనతా పార్టీ తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలుతెలుపుతునన్నారు.



# మహిళల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం

















వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. దేశంలో ఎవరికీ ఈ ఆలోచన రాలేదు. దీపం 2 కింద మళ్లీ మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాను.

**సుమతి, బసవన్నపాలెం:** ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ఆడపిల్లలు కూడా చదువుకోవాలని సైకిళ్లు ఇచ్చారు. మీ ఆశయం నెరవేరిందని అనుకుంటున్నారా?

**సీఎం సమాధానం :** ఆడబిడ్డలంటే బలహీనులు అనే అభిప్రాయం మన సమాజంలో ఉంది. అంతెందుకు పొలంలో కూలి పనులకు వెళ్లినప్పుడు ఆడవారికంటే మగవాళ్లకే ఎక్కువ డబ్బులిస్తారు. ఒకప్పుడు ఆడవాళ్లు సైకిల్ తొక్కలేరని ఇచ్చేవారు కూడా కాదు. మహిళలు తమ శక్తి చూపించాలని, చదువు కొనసాగించాలని 8,9,10 చదివే ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు ఇచ్చాం. దాని వల్ల వారు చదువుకున్నారు. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరి రోజవుతుంది.

**మెహరున్నీసా, పొదిలి :** డ్వాక్రా స్థాపన వెనక మీ లక్ష్యం ఏంటి? లక్షల గ్రూపులు అవుతాయని మీరు ఆనాడే ఎలా ఊహించారు ?

**సీఎం సమాధానం :** డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితంలో వెలుగులు తీసుకొచ్చినందుకు, వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసినందుకు నాకు సంతోషంగా ఉంది. సమాజంలో 50 శాతం ఉండే పురుషులు మాత్రమే పనిచేస్తే అభివృద్ధి అసాధ్యం. అలాగే వారు సంపాదించి మీరు ఇంట్లో కూర్చుంటే చులకనగా చూస్తారు. సమాజం పైకి రావాలన్న, మహిళల గౌరవం పెరగాలన్నా ఒక వేదిక ఉండాలనిపించింది. అదే డ్వాక్రా . అప్పట్లో కొందరు మహిళలు తన భర్త కొడుతున్నాడు, అత్తమామలు వేధిస్తున్నారని నా దగ్గర బాధపడేవారు. వారిని ఎలా డీల్ చేయాలో నేను చిట్కాలు చెబుతూ ఉండేవాణ్ణి. నేడు డ్వాక్రా మహిళల ఆదాయంపైనే కుటుంబం ఆధారపడే పరిస్థితి వచ్చింది. మహిళలను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్తా. గత ఐదేళ్లు ఏం జరిగింది. మిమ్మల్ని బలవంతంగా బస్సుల్లో సభలకు తరలించారు. మధ్యలో వెళ్లిపోకుండా చుట్టూ గుంటలు తవ్వారు. ఇంత స్వేచ్ఛగా మీరు గడిచిన ఐదేళ్లలో మాట్లాడారా చెప్పండి. మీ శక్తి మేరకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తానని హామీ ఇస్తున్నాను.

**మీనమ్మ, సంతనూతలపాడు:** మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంటున్నారు. గ్రామీణ ప్రజలకు వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఆదాయం ఎలా వస్తుంది. అవకాశాలు ఎలా వస్తాయి?

**సీఎం సమాధానం :** ప్రపంచంలో పనివేళల్లో మార్పులు వచ్చాయి. ఏ పని కావాలన్నా రోజుకింత, గంటకింత అన్నట్టుగా ఉంది. కరోనా తర్వాత ఇంటి నుంచి పనిచేయడం అలవాటయింది. గ్రామాల నుంచే పనిచేసే విధానానికి కంపెనీలు శ్రీకారం చుట్టారు. ఇళ్లలో ఉండే ఆడవారు ఖాళీ సమయాల్లో పనిచేయడం ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం కల్పించడం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాం. గ్రామాల్లో కూడా వర్క్ స్టేషన్లు కూడా పెడతాం. అక్కడ కూడా పనిచేసుకోవచ్చు. నెలలో ఒక పది రోజులు దగ్గరలోని పట్టణాలకు వెళ్లి ఉపాధి శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేస్తాం. కంపెనీలు తీసుకొచ్చే బాధ్యత నాది. ఫిజికల్ గా వెళ్లి పనిచేయాలంటే ఖర్చవుతుంది. అదే మన ఊరిలో పనిచేస్తే ఖర్చు తగ్గుతుంది. వర్క్ ఫ్రమ్ హోం వల్ల తల్లిదండ్రులను చూసుకుంటూ వ్యవసాయం కూడా చేసుకోవచ్చు.

**యాంకర్ ప్రశ్న:** ఎక్కువమంది పిల్లలను కనమని మీరు ఈమధ్య పిలుపునిస్తున్నారు. ఈ మెసేజ్ వెనుక కారణం ఏంటి?

**సీఎం సమాధానం :** జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశం. ఐటీలో పనిచేసే భార్యాభర్తలు ...నో కిడ్స్ ...ఓన్లీ ఎంజాయ్ అంటున్నారు. చైనాలో జనాభా తగ్గిపోతోంది. జపాన్ లోనూ అదే పరిస్థితి. యూరప్ లోనూ తగ్గుతున్నారు. అక్కడ వృద్ధులు ఎక్కువయ్యారు. వారి సంపాదన అనుభవించేందుకు కనీసం వారసులు కూడా లేరు. మన దేశంలో ప్రస్తుతానికి జనాభా బాగానే ఉన్నప్పటికీ 20 ఏళ్ల తర్వాత ఇంకా తగ్గుతుంది. నార్త్ లో జనాభా బాగుంది. మన సౌత్ లో ఒక్కరినే కని సరిపెడుతున్నారు. ఒక్కరినే కనమని ఒకప్పుడు నేను పిలుపునిచ్చాను. కానీ నేడు ఇద్దరు, ముగ్గురిని కనమంటున్నాను. దేశ, సమాజ మనుగడ కోసమే ఇలా చెప్తున్నాను. ఒకప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అర్హత లేదని చట్టం చేశాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులు అని చట్టం తేవాలి. అందుకే తల్లికి వందనం తెచ్చాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు ఇస్తాము. ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులు ఉండేవి. ఇకపై ఐదారుమందిని కన్నా కూడా ఆరునెలలు ప్రసూతి సెలవులు, ఇతర ప్రయోజనాలు ఇస్తాము. మహిళలు లేకపోతే సృష్టి లేదు. మిమ్మల్ని కోరేది ఒకటే. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా తయారవుతుంది. ప్రతి ఏడాది తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది. నేనేమీ ఆకాశంలో అరుంధతి నక్షత్రం చూపించడం లేదు. జరిగేపనులే చెప్తున్నాను.

**పరిమళ సుహాసిని, నాగులుప్పలపాడు:** ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను ఎలా తయారు చేస్తారు.

**సీఎం సమాధానం :** సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే. ఏ వ్యక్తీ పుట్టుకతోనే గొప్పవాడు కాలేడు. నేను చదువుకునే రోజుల్లో ఎమ్మెల్యేని కావాలనుకున్నాను. కష్టపడ్డాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. ఎన్టీఆర్ గారిని కలవడం నా జీవితంలో మలుపు. ఆయన కుమార్తెతో పెళ్లి జరిగింది. రతన్ టాటా అంచెలంచెలుగా ఎదిగి తన కంపెనీని ఏస్థాయికి తీసుకెళ్లారో మనం చూశాం. రెడ్డీస్ ల్యాబ్ అంజిరెడ్డి, అపోలో ప్రతాప్ రెడ్డి ఇలా ఎందరో స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ తెస్తున్నాం. ఏఐని ప్రోత్సహిస్తున్నాం. పెట్టుబడుల్లో మహిళలకు 45 శాతం రాయితీలిస్తాం. ఇంట్లో కూర్చునే డిగ్రీలు చేసే అవకాశం కల్పిస్తాం. పెళ్లి తర్వాత కూడా నాలుగైదు డిగ్రీలు చేసిన ఆడపిల్లలను చూశాను. వాట్సాప్ గవర్నెర్స్ తెచ్చాను. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే ప్రభుత్వ సేవలు పొందే వెసులుబాటు కల్పించాము.

**ప్రశ్న, పూర్ణిమ ఒంగోలు :** టెక్నాలజీ గురించి మీరు చెబుతూ ఉంటారు. మహిళలు డబ్బు సంపాదించడంలో టెక్నాలజీ ఎలా ఉపయోగపడుతుంది

**సీఎం సమాధానం :** ఒకప్పుడు నేను సెల్ ఫోన్ అంటే అందరూ నన్ను ఎగతాళి చేశారు. నేడు సెల్ ఫోన్ లేనివారు ఎక్కడా కనిపించరు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువయ్యింది. అయితే ఫోన్ ను సద్వినియోగం చేసుకోవాలి. యూట్యూబ్ లు చూస్తే చెడు అలవాట్లు వస్తాయి. నాలెడ్జ్ ఎకానమీలో టెక్నాలజీ భాగమైంది. ఒకప్పుడు వ్యవసాయంలో తెగుళ్లు వస్తే పురుగులమందు కొట్టేవాళ్లం. కానీ నేడు డ్రోన్ ద్వారా ఎక్కడ తెగులు ఉంటే అక్కడే మందు కొడుతున్నాం. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రంలో వరి, గోధుమలు పండించేవారు. ఎరువులు ఎక్కువ వేసి పండించడంతో అక్కడి ప్రజలు కేన్సర్ బారిన పడ్డారు. పంజాబ్ నుంచి కేన్సర్ రోగులతో ప్రతి రోజు ఒక రైలు ఢిల్లీకి వస్తుందంటే పరిస్థితి ఎంత ప్రమాదంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే మనం తినే తిండిపై శ్రద్ధ పెట్టాలి.

**యాంకర్ భార్గవి:** మీ సతీమణి భువనేశ్వరి గారు హెరిటేజ్ , ఎన్టీఆర్ ట్రస్ట్ వ్యవహారాలు చూస్తున్నారు. ఆవిడకు మీరు ఎన్ని మార్కులు వేస్తారు.

**సీఎం సమాధానం :** భువనేశ్వరిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. హెరిటేజ్ ద్వారా ఎందరికో ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఆవిడ దగ్గర సేవలు పొందే వారే మార్కులు వేస్తారు.

**సుజాత, పెదారకట్ల గ్రామం:** నేను 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను. మా పశ్చిమ ప్రకాశంలో తాగు, సాగు నీటి కోసం ఎంతో కష్టపడుతున్నం. పశువులకు కూడా నీరు అందించలేకపోతున్నాం. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది.

**సీఎం సమాధానం :** వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని గత ముఖ్యమంత్రి చెప్పాడు కదమ్మా. 1996లో వెలిగొండ ప్రాజెక్టు కు ఫౌండేషన్ నేనే వేశా. వాళ్లలా డ్రామాల నీళ్లు కాదు... ప్రాజెక్టు పూర్తిచేసి అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతానికి నీరు అందిస్తాను. నీరు ఒక భద్రత. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాను. గోదావరి నీరు వెలిగొండ ద్వారా మీకు ఇస్తాను. కృష్ణా నీరు కూడా అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాను. ప్రాజెక్టు కోసం భూములు పోగొట్టుకున్న వారినీ ఆదుకుంటాను. ప్రజలను మభ్య పెట్టడం, మోసం చేయడం కరెక్ట్ కాదు. అలగే... ఏది వాస్తవం, ఏది అవాస్తవమో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి.

**యశస్వి, ఎమ్ బీఏ స్టూడెంట్:** గతంలో టీవీల్లో బూతులు వినబడేవి. మీరు ముఖ్యమంత్రి అయ్యాక బూతులు, తిట్లు తగ్గాయి. మహిళల రక్షణకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు సార్ ?

**సీఎం సమాధానం :** ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక బూతులు కంట్రోల్ చేశాము. టీవీల్లో, అసెంబ్లీల్లో, సోషల్ మీడియాలో బూతులు లేవు. ఎవరైనా బూతులు మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పవు. సమాజంలో సభ్యత ఉండాలి. మన పిల్లలకు సంస్కారం నేర్పించాలి. బూతులు తిట్టుకుంటే భావితరాలు నాశనమవుతాయి. గత ఐదేళ్లలో గంజాయి రాష్ట్రంలో ఒక పంట అయిపోయింది. ఎక్కడికక్కడ గంజాయి తయారుచేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. గంజాయి , డ్రగ్స్ కి ఎందరో బానిసలయ్యారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయిని అరికట్టగలుగుతున్నాం. డ్రోన్ ల ద్వారా గంజాయి పంట పండించే ప్రాంతాలను గుర్తించి కట్టడి చేస్తున్నాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే అదే వారికి చివరిరోజు. ఆడబిడ్డల రక్షణ కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి యాప్ తీసుకొచ్చాం. మీరు ఒక్క మెసేజ్ ఇస్తే 7 నిమిషాల్లో పోలీసులు వచ్చేస్తారు.

**సరళి, ఎంబీబీఎస్ స్టూడెంట్:** ముఖ్యమంత్రిగా మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉంటాయి. కానీ మీ ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. మీ ఆరోగ్య రహస్యం ఏంటి సార్ ?

**సీఎం సమాధానం:** నేను నిద్రలేచినప్పటి నుంచి పడుకునే వరకూ పనిచేస్తాను. యువత కంటే ఎక్కువ దూరదృష్టితో ఆలోచిస్తాను. నేను చేసే పనులతో తెలుగుజాతి బాగుపడాలి అని తపిస్తాను. మంచి పేరు తెచ్చుకోవాలన్నది నా స్వార్థం. మన ఆలోచనలు సరిగా ఉంటే ఆరోగ్యం కూడా సరిగా ఉంటుంది. తప్పుడు ఆలోచనలు ఉంటే తప్పుడు పనులు చేస్తారు. దీని వల్ల టెన్షన్ వస్తుంది. నేను పడుకున్న రెండు నిమిషాల్లో నిద్రపోతాను. అలారం మోగేదాకా నిద్రలేవను. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 53 రోజులూ 70 దేశాల్లో తెలుగువారు శాంతియుతంగా నిరసన తెలిపారు. వారు చూపిన అభిమానాన్ని నా జీవితంలో మర్చిపోలేను. ఇక ఆరోగ్యం విషయానికి వస్తే నాలుకను కంట్రోల్ చేసుకోకపోతే రోజూ ఆస్పత్రికి వెళ్లాల్సిందే. మందులకు అలవాటైతే బాడీలో తేడాలు వస్తాయి. శరీరానికి కావాల్సింత మాత్రమే తినాలి. స్వీట్స్ తింటే బాగుంటుంది. కానీ షుగర్ వస్తుంది. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. సమయానికి భోజనం చేయడం కూడా మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నిద్ర, తిండి, ఆలోచన, పని ఇవి ముఖ్యం. రోజూ నడక అలవాటు చేసుకోవాలి. నేను ఒక రింగ్ పెట్టుకుంటాను. నా బాడీ ఎలా ఉంది, ఎలా నిద్ర పట్టింది, ఎనర్జీ ఉందా లేదా అన్నీ చెబుతుంది. నేను మంచినీళ్లు తాగుతుంటే కొందరు ఎగతాళి చేస్తారు. నా ఆరోగ్యం బాగోక ఇంట్లో రెండు రోజులు పడుకుంటే ఈ రాష్ట్రానికే నష్టం. నాకు ఆరోగ్యం సరిగాలేక సెలవులు తీసుకోవడం ఇంతవరకూ ఎవరూ చూసుండరు. మన తలసరి ఆదాయం రూ. 2 లక్షల 68 వేలు. దీన్ని 58 లక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రతి ఏడాది ప్రజల ఆదాయం 15 శాతం పెరిగితే అది సాధ్యమే. సంపద, ఆరోగ్యం, ఆనందం మన సిద్ధాంతాలు. నిజం చెప్పాలంటే మీతో మాట్లాడాక నా ఎనర్జీ డబుల్ పెరిగింది.

**రిషిత, బీఎస్సీస్రష:** మార్కాపురంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయండి. డిగ్రీ అయ్యాక పెద్ద చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే పెడితే మా తల్లిదండ్రులకు కూడా ధైర్యంగా ఉంటుంది. అలాగే మార్కాపురాన్ని జిల్లా చేయండి.

**సీఎం సమాధానం :** తల్లీ...నీకు ఓటు హక్కు లేకపోయినా డిమాండ్ చేస్తున్నావు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మార్కాపురాన్ని జిల్లా చేస్తాను. పీజీ సెంటర్ కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాను.

**శైలజ, మెప్మా సభ్యురాలు :** మాకు రూ. 8 వేలు జీతం వస్తుంది. 25 గ్రూపులకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాం. మాకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలి. పశ్చిమ ప్రకాశం జిల్లాను ఆదుకోవాలి.

**సీఎం సమాధానం :** గత పాలకులు వెళ్తూ వెళ్తూ రూ. 10 లక్షల కోట్లు అప్పు అప్పగించి పోయారు. ఆ అప్పు, వడ్డీ రెండూకట్టాలి. వడ్డీ కట్టాలి. ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి. మీ అందరికీ న్యాయం చేస్తాను.

**హెల్త్ ప్రొవైడర్:** గత ప్రభుత్వంలో మాకు జీతాలు సరిగా వేయలేదు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మేము ఎంపికయ్యాము. మమ్మల్ని ఆదుకోండి సార్.

**సీఎం సమాధానం :** నేను అందరి సమస్యలు పరిష్కరిస్తాను. కొంచెం టైమ్ పడుతుంది. యువత ఆలోచన చేయాలి. రాష్ట్రంపై అప్పుల భారం ఉంది. సంపద పెంచాలి. అవతలివాళ్లలా నేను అబద్ధాలు చెబుతూ బుకాయించడం లేదు. తప్పుకుండా అందరికీ న్యాయం చేస్తాను. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన, సేవలు అందిస్తున్న మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సన్మానించారు.

## ఏపిజిఇఏ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 08**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపిజిఇఏ) ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని సంఘ భవనం నందు మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్ కోశాధికారి రంగారెడ్డి, జిల్లా సహ అధ్యక్షుడు మసూద్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్వీ రమణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, భూపాల్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ , యేసురత్నం చంద్రశేఖర్ గోపికృష్ణ, డాక్టర్ రజిత మానస, వనజ ,గౌరీ,సుమతి దర్శి అధ్యక్షులు సుబ్బారెడ్డి, కనిగిరి అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి సాధ్యం

**బెల్లంకొండ విజయలక్ష్మి స్పష్టం**





**పొదిలి, పెన్ పవర్ మార్చి 8**

మహిళాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత్రి బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు శనివారం నాడు మండలంలోని కంబాలపాడు గ్రామం వద్దగల బెల్లంకొండ విద్యాసంస్థ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో మహిళ యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారనే నానుడిని ఈ సందర్భంగా విజయలక్ష్మి ఉదాహరించారు అంతటి ప్రాధాన్యత కలిగిన మహిళలకు సమాజంలో సమాన హక్కులు కల్పించాలని అందుకు ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలని కోరారు స్త్రీ శక్తి, స్త్రీ ప్రగతి, మహిళా సాధికారికత సమాజ వికాసం లాంటి విధానాలు ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతాయని ఆమె చెప్పారు సృష్టికి మూలమైన స్త్రీ పట్ల అందరూ గౌరవ మర్యాదలు చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజయలక్ష్మి స్పష్టం చేశారు సమావేశానికి ప్రిన్సిపాల్ నారపు శెట్టి నాయుడు అధ్యక్షత వహించారు సమావేశంలో బెల్లం కొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, మెహరూన్, కిరణ్ మయి, స్వప్న, ప్రణీత తదితర అధ్యాపకులతోపాటు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పొదిలిలో పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 8**

పొదిలిలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని పెన్షనర్ల భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పెన్షనర్ల సంఘం మహిళా కార్యదర్శి డి దానమ్మ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా దానమ్మ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా చెప్పారు మహిళల పట్ల అందరూ గౌరవ మర్యాదలతో ప్రవర్తించాలని, అప్పుడే మహిళా దినోత్సవానికి సార్ధకత ఏర్పడుతుందని ఆమె చెప్పారు అలాగే పెన్షన్ల సంఘం మహిళా నాయకులు దుర్గావతి, విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు సమావేశంలో పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ మధార్ వలి ఆలపించిన మహిళ జన్మకు వందనం అనే కవిత సభికులను ఎంతగానో ఆకట్టుకుంది అనంతరం పెన్షనర్ల సంఘం కు చెందిన పలువురు మహిళలను శాలువలు, పూలదండలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పెన్షన్ల సంఘం నాయకులు ఏ బాదుల్లా, ఏ వీరారెడ్డి, సుబ్బారావు, మోహన్ రావు, డిఎల్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డికి ఘన స్వాగతం పలుకుదాం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు –వీపీఆర్ ఉచిత ట్రై సైకిళ్ల కార్యక్రమ పనుల పరిశీలన.



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 08:**

వీపీఆర్ ట్రస్ట్ ద్వారా వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ మరియు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశానికి నేడు గుడ్లూరు విచ్చేయుచున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుదామని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన గుడ్లూరులో నేడు జరుగనున్న ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశ కార్యక్రమ ఏర్పాట్లు జరుగుతున్న స్థలా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను పరిశీలించి, సభా వేదికను దగ్గరకు వెళ్లి పరిశీలించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మీరందరూ తెలుగుదేశంపార్టీని గెలిపించి తొమ్మిది నెలలు అయిన సందర్భంగా అందరిని కలవాలనే ఉద్దేశ్యంతో ఆత్మీయ సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని, పార్లమెంట్ సభ్యులు అంటే ఎప్పుడూ బిజీగా ఉండటం సహజంగా మనం చూస్తూ ఉంటామని, అటువంటి బిజీలో ఉండి కూడా తమ ప్రజలతో ఆత్మీయ పలకరింపుతో పాటు, తమ వీపీఆర్ ట్రస్ట్ ద్వారా కందుకూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలలో ఉన్న పేద వికలాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం చాలా మంచి నిర్ణయం



అని, ఎంపీ వేమిరెడ్డి గొప్ప మనస్సుకు ఇది నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు. తొలుత ట్రై సైకిళ్లను పంపిణీ చేసి, అనంతరం ప్రజలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొని తన ప్రసంగాన్ని వినిపిస్తారని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గుడ్లూరు మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వివిధ మండలాల





అధ్యక్షులు , ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మరియు వీపీఆర్ కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

### డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫారెస్టు టైగర్ నిషా కుమారి



గిద్దలూరు పెన్ పవర్ మార్చి 8

గిద్దలూరు శాఖ గ్రంథాలయంలో శనివారము నాడు మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫారెస్టు టైగర్ నిషా కుమారి హాజరై తొలుత సరస్వతి మాత విగ్రహానికి పుష్పలంకరణ చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు ఆకాశమే హద్దుగా ఎదిగి ఆర్థిక అభివృద్ధి సాధించేయాలన్నారు. ఎక్కడ మహిళలు పూజలు అందుకుంటారు అక్కడ దేవతలు కొలువై ఉంటారని మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూసే సమాజం సరికాదన్నారు ఒకనాడు మాతృ స్వామి యొక్క సమాజం నుంచి నెమ్మదిగా పితృ స్వామి దిశగా పరిస్థితులు మారాయన్నారు జర్మనీ కమ్యూనిస్టు నాయకురాలు క్లారా పోరాట ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాసమితి గుర్తించిందని అన్నారు. ఈ సందర్భంగా నిషా కుమారి కి కృష్ణం శెట్టిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూరేఖ సత్కరించి పుష్పగుచ్చం అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన విశ్రాంత ఉద్యోగులు బీరం రామిరెడ్డి అధ్యక్షతన మహిళా దినోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి విశ్రాంతి ఉప విద్యాశాఖ అధికారి కాశిశ్వరరావు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు రెడ్డి మల్లారెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మొర్రి పిచ్చయ్య డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫారెస్ట్ టైగర్ నిషా కుమారి సత్కరించారు.

# వైభవంగా గ్రామోత్సవము

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు







**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 8**

చంద్రశేఖరపురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గరుడ విమాన కలశ జీవద్వజ రాజగోపుర ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి గన్నవరం మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వర్లు డిప్యూటీ రిటైర్డ్ కలెక్టర్ ప్రభాకర్ రావు మరియు రిటైర్డ్ కలెక్టర్ నాగబాబు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం అన్నప్రసాదవితరణ చేశారు తదుపరి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహమూర్తులను గ్రామోత్సవము నిర్వహించారు గ్రామోత్సవంలో భాగముగా తిరుపతి ఇస్కాన్ రూపేష్ ప్రభూజి బృందం వారిచే నగర సంకీర్తనలు మరియు స్వామివారి ప్రవచనములు నిర్వహించారు పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు విజయ దంపతులు కుమారుడు సాయి అభినయ్ భార్గవి దంపతులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# అపురూపమైనదమ్మ ఆడజన్మ

మహిళా గొప్పతనం వెలకట్టలేనిది, అనిర్వచనమైనది.

తల్లిగా చెల్లిగా ఇల్లాలుగా ఏ పాత్ర పోషించిన మహిళా గొప్పతనం వర్ణించనలవి కానిది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అల్లినగరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మునగనూరి రామకృష్ణయ్య రచించిన కవిత ఆదర్శనీయం .




**కొమరోలు పెన్ పవర్ మార్చి 8**

జ కారేసు దాసి..కరణేషు మంత్రి..భోజ్యేషు మాతా ....శరణేసు రంభ. అపురూపమైనదమ్మ ఆడజన్మ అంటూ సినిమా రచయిత మహిళ గురించి వర్ణిస్తూ రాసిన పాట ను సార్థకం చేస్తూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పది విలువైనది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మునగనూరి రామకృష్ణయ్య రచించిన కవిత ఆదర్శనీయంగా, అభినందనీయంగా మారింది. తల్లిగా ,చెల్లిగా ,ఇల్లాలుగా, ఉపాధ్యాయురాలిగా ,స్వాతంత్ర సమరయోధురాలుగా ఇలా అనేక పాత్రలలో రాణిస్తున్న మహిళ గొప్పతనాన్ని చాటుతూ మహిళలపై ఆయనకున్న అపారమైన గౌరవాన్ని చాటి చెబుతూ మునగనూరి రామకృష్ణయ్య ఆదర్శవంతమైన కవితను రచించి పలువురితో ప్రశంసలు అందుకుంటున్నారు.



**సీసమాలిక**

అమ్మగా, అక్కగా, యనురాగ మూర్తిగా, చెల్లిగా ,భార్యగా ,
చెలిమితోడ వంటయిల్లే కాదు, వసుధనందెచటైన తక్కువే కాదంటు నెక్కువనుచు, నాది కాలమునుండి ననవరతంబుగా పోరునే సల్పిన ధీరురాలు స్వాతంత్ర్య సమరాన సమర శంఖమునూది, పురుషుల ధీటుగా పోరుసల్పి, సంఘమందున తాను సంఘటితంబుగా చేవను జూపిన చెలులువారు. అవని యందేకాక యాకాశ మందునా, నర్థభాగము తాము నాక్రమించె కావ్యంబులెన్నెన్నొ కమనీయముగ రాసి, పాండిత్యమరసిన పంతులమ్మ కాలానుగుణముగా కలియుగ మందున, అంచలంచలు గాను నధిగమించి వివిధ రూపంబుల వివిధ పాత్రలయందు నొదిగినావుగదమ్మ నువిధ నీవు.....

**తే.గీ**

పురిటి నొప్పులనోర్చిన పుణ్యవతిగ
జన్మనిచ్చిన జననివై జగతియందు
పూజనీయురాలవు నయ్యి పుడమియందు
వందనంబులుబొందిన వనితవమ్మ....

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మునుగనూరి రామకృష్ణయ్య రచించిన పద్యమాలిక అభినందనీయం.

మునగనూరి రామకృష్ణయ్య మీకు పెన్ పవర్ పత్రికా యాజమాన్యం తరఫున హ్యాట్సాఫ్.

# ఘనముగా మహిళా దినోత్సవ వేడుకలు

### అరివేములలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 8**

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆనందం నవబడి చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ ఆల్బర్ట్ మ్యాథ్యూస్ అన్నారు. ఆనందం నవమణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అరివేములలో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తదుపరి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధా రుక్మిణమ్మ, షేక్ గౌసియా, నాగేశ్వరి, ఇమ్మానుయేలు, సంగటి ఏబు, సుధాకర్ పాల్గొన్నారు. మండలంలోని సిఎస్పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు శీలంవారిపల్లి కదిరి వెంకటనరసయ్య లక్షమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసిఆర్ పిఎఫ్ ప్రకాశం జిల్లా హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అడ్వైజర్ ముత్యాల నరేష్ రెడ్డి విద్యార్థులకు ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్ మరియు కంపిటేటివ్ కోచింగ్ సెంటర్ కరపత్రాలను పంపిణీ చేశారు.

## విగ్రహ ప్రతిష్ట వేడుకలలో పాల్గొన్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానం ఈవో గిరిరాజు నరసింహబాబు

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 8**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామములో రిటైడ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట వేడుకలలో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు ఆలయ అర్చకులు మంకాల శివ ప్రసాదు శర్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రిటైడ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు కుటుంబ సభ్యులను ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది.



# నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలి

## ఏ.కే.యూ వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మార్చి 8:**

మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలు లోని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణం నందు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు జరుగుతున్న ఫిట్ ఇండియా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు పురోభివృద్ధి సాధిస్తున్నారని విద్య,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులతో పాటు సమానంగా పోటీ పడుతున్నారని,శాస్త్ర సాంకేతిక,సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాలు అన్నింటిలో మహిళలు ముందు ఉండాలని ఆకాంక్షించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా , సరోజినీ నాయుడు, సునీత విలియమ్స్ లాంటి మహిళామూర్తులను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో మహిళలు ముఖ్యంగా కళాశాల యువతులు, పాఠశాలల బాలికలు ముందుకు సాగాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ఏర్పాటు చేసిన 6కే రన్ కార్యక్రమాన్ని వి.సి ప్రొఫెసర్ మూర్తి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వద్ద నుంచి ప్రారంభమై మినీ స్టేడియం, భాగ్యనగర్ నాలుగో లైన్,రిమ్స్ వైద్యశాల, నెల్లూరు బస్టాండు, రామ్ నగర్ నాలుగో లైన్, ఇన్కమ్ ట్యాక్స్ కార్యాలయం, బిలాల్ రెస్టారెంట్, నవోదయ స్కూల్ మార్గం గుండా తిరిగి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణానికి చేరింది. ఈ సందర్భంగా యువతులు, మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ మహిళా భ్యుదయం, మహిళా దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ఎం.ఎడ్ విభాగం సహాయ ఆచార్యురాలు డాక్టర్ అమృతవల్లి, శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వసంత లక్ష్మీ, మహిళా అధ్యాపకులు ఏ.సిరి తేజ,పి.నాగలక్ష్మి తదితరుల తోబాటు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సహాయ ఆచార్యుడు ఆడపాల. వెంకటేశ్వర్లు, బి.పి.ఎడ్, ఎం.పి.ఎడ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వైసీపీ మండల కన్వీనర్‌గా కాకర్ల కృష్ణారెడ్డి







**దొనకొండ మార్చి 8 పెన్ పవర్**

వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గా కాకర్ల కృష్ణారెడ్డి నూతనంగా నియమిస్తున్నట్లు ఆ పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇచ్చింది ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే డా. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సహకారంతో తమకు ఈ బాధ్యతలు అప్ప చెప్పారని మండల నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారంటూ తెలిపారు పార్టీ శ్రేణులు ఆయనను శుక్రవారం కలిసి పూలమాలలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు వారిలో జిల్లా యాక్టివ్ సెక్రటరీ బత్తుల వెంకటసుబ్బయ్య బూత్ కమిటీ అధ్యక్షులు కాలూరి రమణయ్య. తాళ్లూరి నాగేష్ వల్లపునేని వీరాచారి. డి ఇస్మాయిల్ వై బాలకృష్ణ మూడో మంచు చిన్న ముసలయ్య పులిమి శివ. కే ప్రసాద్. సిహెచ్ నాగార్జున హుస్సేనయ్య విజయ్ తదితరులున్నారు.

## మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరణ

***12న విజయవాడలో నిర్వహించే***

***మహా ధర్నాను జయప్రదం చేయాలి***

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 8**

వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై ఈ నెల 12 న నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు కోరారు. మహాధర్నా పాంప్లెట్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికుల డిమాండ్లు సాధన కోసం ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ లోని ధర్నా చౌక్ లో ఈ మహా ధర్నా కార్యక్రమం చేపడుతున్నాడు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊస రాజ్యలక్ష్మి, ఎస్ తిరుపతి రెడ్డి, గుర్రం లక్ష్మయ్య, డోల తిరుపతయ్య, బి ఏసురత్నం పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

***కొమరోలు లోని కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.***

***మహిళా వంటింటి కుందేలు అనేది పాత సామెత.***

***నూతన యుగంలో పురుషలతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలి.***

***తల్లిగా, చెల్లిగా, ఇల్లాలుగా, ఉపాధ్యాయురాలుగా, విమాన పైలట్ గా ఒక శక్తిగా రాణిస్తున్న మహిళలను ఆదరించాలి.***





**కొమరోలు పెన్ పవర్ మార్చి 8**

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ,అందుకు సమాజం కూడా తమ వంతుగా సహకారం అందించాలని కొమరోలు లోని ఉచిత మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్ర నిర్వాహకురాలు అంజలి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొమరోలు లోని ఉచిత మహిళ కుట్టు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా కేంద్రాలలో కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు పంచుకున్నారు. కొమరోలు లోని యూనియన్ బ్యాంక్ పై అంతస్తులో నిర్వహిస్తున్న మహిళ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా అంజలి మాట్లాడుతూ, మహిళలు వంట ఇంటి కుందేలు అనేది పూర్వ సామెత అని ,అయితే నేడు మహిళలు విద్యారంగం తో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోని పయనిస్తున్నారని అన్నారు .పురుషులతో పాటుగా మహిళలు కూడా శక్తి సామర్థ్యాలు కూడా కట్టుకొని అన్ని రంగాలలో రాణిస్తూ తాము సైతం అంటూ ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు .అందుకు సమాజం కూడా మహిళల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. మహిళలు కూడా విద్యావంతులు కావాలని తద్వారా ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆమె తెలిపారు. తల్లిగా ,చెల్లిగా, ఇల్లాలుగా ఉపాధ్యాయురాలుగా ఒక శక్తిగా ,భూమి మీదనే కాకుండా గగనయానంలో కూడా మహిళలు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూ అభినందనలు పొందటం మహిళా లోకానికి గర్వకారణం అని ఆమె పేర్కొన్నారు .మహిళలు తల్లిగా, చెల్లిగా, ఇల్లాలుగా తన పాత్ర పోషిస్తూనే, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆమె కోరారు ఆ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర

## గ్రామంలోని పలు సమస్యలను తెలిపిన ప్రజలు

## సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 8**



ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర శనివారం చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రారంభించారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల ను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఊసా రాజలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు లేక ఇబ్బంది పడుతున్నట్లు పలువురు సిపిఎం పార్టీ బృందానికి విన్నవించారు. ఉపాధి పనులు చేపట్టకపోవడంతో పనులు లేక ఇబ్బంది పడుతున్నామని, జాబ్ కార్డులు ఇప్పించాలని పలువురు కోరారు. మిట్టపాలెం లోని ఎస్సీ కాలనీలో ఒక బజారు మొత్తం విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బంది పడుతున్నట్లు ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. స్మశాన స్థలం కావాలని మిట్టపాలెం దళితులు కోరారు. ఈ సందర్భంగా ఊసా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ని వెంటనే సరైన గాడిలో పెడతానని చెప్పిన చంద్రబాబు పేద ప్రజలకు మేలు చేకూరే పనులు ఒక్కటి చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు జరపాలని కోరారు. గ్యాస్ లబ్ధిదారులకు వినియోగదారులకు 24 గంటలు లోపే తమ ఖాతాల్లో నగదు జమ చేస్తామన్న మాటలు ఆచరణలో అమలు కావడం లేదని ఆరోపించారు. విద్యుత్తు చార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని చెప్పిన చంద్రబాబు విద్యుత్ భారాలు అధికంగా మోపుతున్నారన్నారు. బిల్లు కన్నా అదనపు చార్జీలు ఎక్కువగా వేస్తూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లకు మేము వ్యతిరేకమని, ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలగొడతామని లోకేష్ ఎన్నికల ప్రచారంలో చెప్పారని, ప్రస్తుతం ఈ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు వేగంగా బిగిస్తుందని ఆరోపించారు. ఈ స్మార్ట్ మీటర్లని విద్యుత్ వినియోగదారులు అందరూ వ్యతిరేకించాలని కోరారు. డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వెలుగొండ ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఎస్ తిరుపతి రెడ్డి, డోల తిరుపతయ్య, గుర్రం లక్ష్మయ్య, బక్క ఏసురత్నం లు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళా శక్తి చాటాలి

**- ప్రముఖ గైనకాలజిస్ట్ చాపల శాంతకుమారి**







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 08**

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది మహిళా శక్తిని చాటాలని శ్రీరామ్ సుపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ చాపల శాంతకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు డైఫీ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మైత్రేయి నీట్ అకాడమీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సభను నిర్వహించారు. సదస్సు కు మైత్రేయి నీట్ అకాడమి డైరెక్టర్ ఎస్. రామారావు అధ్యక్షతన వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా శ్రీరామ్ సుపర్ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత ప్రముఖ ఎముకలు, నరాలు, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ విద్యార్థినిలు గురించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఆడ.. మగ బేధాలు చూపకుండా ఇద్దరినీ సమానంగా పెంచాలని, బాగా చదివించాలన్నారు. మహిళా విద్యార్థినులు బాగా చదివి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని సూచించారు. అన్ని రంగాల్లో ముందుండాలని మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం డైఫీ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఉన్న మహిళా చట్టాలను అమలు చేయాలని రోజురోజుకు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, విద్యార్థినులు బాగా చదివి అన్ని రంగాల్లో ముందుండాలని మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రేయి నీట్ అకాడమి ప్రిన్సిపాల్ ఏడుకొండలు, డైఫీ నాయకులు పి కిరణ్,పి రాంబాబు,టీ.నవీన్ శ్రీరామ్ హాస్పటల్ ఎఫ్ఓ మేనేజర్ నల్లగట్లచిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాపట్ల పోలీసులు ఆధ్వర్యంలో ర్యాలీ.





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 8**

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పర్యవేక్షణలో బాపట్ల చిల్ రోడ్డు సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఐద్వా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు సమానత్వం కోసం మహిళలు చేస్తున్నటువంటి శ్రమకు గుర్తింపు కోసం మహిళలకు రక్షణ భద్రత ఉండాలని 9011లో ప్రారంభించారని అన్నారు.30 సంవత్సరాల క్రితం బీజింగ్ లో ప్రపంచంలో అన్ని దేశాల అధినేతలు కలసి ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించారని అన్నారు. సమాజంలో స్త్రీలు పురుషులు ఇద్దరు కలిసి చేసేటటువంటి శ్రమకు తగినటువంటి గుర్తింపు సమాన మైనటువంటి గుర్తింపు ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధించబడుతుందని అన్నారు. అనంతరం మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల సర్కిల్ సీఐ హరి కృష్ణ,బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు,టౌన్ ఎస్సై విజయ్ కుమార్, ఎస్సై చంద్రావతి,రూరల్ ఎస్సై శ్రీనివాసరావు,బాపట్ల కాలేజ్ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె సుబ్బారావు,ఏ పిచ్చయ్య, ఆడే జ్యోత్స్న, డాక్టర్ రాజ కుమారి, భవాని, అరుణ కుమారి, కోమలి బాపట్ల కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రతిభ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కందుకూరు పెన్ పవర్,మార్చి 8**

శ్రీ ప్రతిభ మహిళా కళాశాల కందుకూరు లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహపూర్వకంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళా సాధికారత, సురక్షిత విద్య పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ముఖ్యంగా శ్రీ ప్రతిభ మహిళా కాలేజీ కందుకూరులో ఒకేఒక్క బాలికల కాలేజీగా ఉండటం విశేషంగా నిలిచింది. విద్యార్థినులకు భవిష్యత్తులో స్వయం సమృద్ధి సాధించడానికి అవసరమైన మార్గదర్శకాలు అందించడంతో పాటు, మహిళా సాధికారత పై చర్చలు జరిగాయి.

సురక్షిత విద్యపై అవగాహన పెంచుతూ వేడుకల్లో భాగంగా, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా దినోత్సవ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ, సమాజంలో మహిళల హక్కులు, సాధికారతను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండాలి

*నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వి.శాలిని రెడ్డి*







**కందుకూరు పెన్ పవర్, మార్చి 8:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కందుకూరు నాగార్జున పబ్లిక్ స్కూల్లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వి.షాలినీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు పురోభివృద్ధి సాధిస్తున్నారని విద్య ఉద్యోగ వ్యాపారాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని శాస్త్ర సాంకేతిక సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అన్నిటిలో మహిళలు ముందు ఉండాలని ఆకాంక్షించారు. మదర్ తెరిసా, సరోజినీ నాయుడు, సునీత విలియం లాంటి మహిళామూర్తులను స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో మహిళలు ముందుకు సాగాలి అని తెలిపారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీలను అందరిని ఘనంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలబ్రహ్మం, మర్రెడ్డి, ఉపాధ్యాయినీలు పద్మావతి, స్టెనీ, సరస్వతి, యం. సౌజన్య, పి రమాదేవి, శ్రీదేవి, సుహాసిని, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## కాలినడక మెట్ల మార్గ పనులను వేగవంతం చేయాలి

**కందుకూరు పెన్ పవర్, మార్చి 8**

రాష్ట్రం లోనే 2వ నారసింహ క్షేత్రం గా వెలుగొందు చున్న వలెటివారపాలెం మండలం లోని శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి భక్తులకు అనుకూలంగా ఏర్పాటు చేయుచున్న మెట్ల మార్గాన్ని రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని వేగవంతం గా పనులను పూర్తి చేయించాలని ఆ మార్గము లో పయనించిన కందుకూరు బా జ పా నియోజకవర్గ సమన్వయ కర్త గట్టమనేని హరిబాబు అధికారులను కోరారు. దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ లో స్వయంగా పాల్గొని పదార్థాలు శుచిగా రుచిగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు.



# టిడిపి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం

### ః హాజరైన ఇంటూరి సౌజన్య -ః మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ః ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి





**కందుకూరు పెన్ పవర్, మార్చి 8:**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పాల్గొన్నారు. ఇంటూరి సౌజన్య మాట్లాడుతూ ముందుగా అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రతి మహిళా విద్యావంతురాలై ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని తల్లిదండ్రులు ఆడ మగ అనే తేడా లేకుండా పిల్లలందరినీ సమానంగా చదివించాలన్నారు మహిళల శక్తి సామర్థ్యాలను వారి కుటుంబ అభివృద్ధికే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా మహిళలకు ముందు రావాలన్నారు. నేడు పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రతి మహిళ వివిధ రంగాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని సౌజన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పువ్వాడ మౌనిక బత్తిన ఆదెమ్మ, లక్ష్మీ రాజ్యం, ద్రాక్షాయని, పద్మ, మీనా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకాశంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### క్రీడా పోటీలు





**కందుకూరు పెన్ పవర్, మార్చి 8**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 7, 8, తేదీల్లో మహిళా విద్యార్థినులు, మహిళా బోధకుల కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళల శారీరక, మానసిక సామర్థ్యాన్ని పెంపొందించేలాజ ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. క్యారమ్, చెస్, టగ్ ఆఫ్ వార్, ఖో ఖో, త్రోబాల్, టెన్నికాయిట్ వంటి క్రీడలు నిర్వహించగా, ఇవాళ జరిగే పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు రేపటి ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. కళాశాల కరస్పాండెంట్ డా. కె. రామయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో మహిళలకు గల విలువను గుర్తించి, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కళాశాల సాంకేతిక సంచాలకుడు డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషించేవారు వారి ఆత్మవిశ్వాసం, శక్తి ప్రతి రంగంలో మేధావులు, నాయకులుగా మిగిలిపోయేలా చేస్తుంది అని చెప్పారు. జప్రతి మహిళను గౌరవించడం మాత్రమే కాదు, ఆమెను సమాజంలో సమాన హక్కులు కల్పించడం కూడా మన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థినులు, మహిళా సిబ్బంది భారీ స్థాయిలో పాల్గొని, తాము పురుషులకు సమానమేనని నిరూపించుకున్నారు. క్రీడా పోటీలను అకడమిక్ ఇంచార్జ్ మీరవలి ఎంబీఏ విభాగాధిపతి డా. కె. పవనిజ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఫైనల్స్‌లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఆర్డునో ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్




**కందుకూరు పెన్ పవర్ మార్చి 8:**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఏపీఎస్ఎస్‌డీసీఆధ్వర్యంలో ఆర్డునో ప్రోగ్రామింగ్ పై ఒక వారం పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో బి.టెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఎస్‌డీసీ శిక్షణకర్త యమ్. ఉమా మహేశ్వరరావు నేతృత్వం వహించారు. ఈ వర్క్‌షాప్‌లో శిక్షణకర్త విద్యార్థులకు ఆర్డునో ప్రాథమిక పరిజ్ఞానం నుండి ప్రోటోటైప్ ప్రోగ్రామింగ్ వరకు వివరిస్తూ, ప్రాక్టికల్ ప్రాజెక్ట్‌లను రూపొందించడానికి మార్గదర్శనం ఇచ్చారు. కార్యక్రమ ముగింపు రోజున, విద్యార్థులు ఆర్మీ, భద్రత, స్మార్ట్ సిటీ వంటి అవసరాలకు ఉపయుక్తంగా ఉండే ఆర్డునో ప్రోటోటైప్ మోడళ్లను రూపొందించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌లు ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు కళాశాల యాజమాన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ రంగంలో ఈ.సి.ఈ, ఈ.ఈ.ఈ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, రాబోయే రోజులు ఈ శాఖల విద్యార్థులకు స్వర్ణయుగం అవుతాయని అన్నారు. విద్యార్థులు తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉత్తమ ఉద్యోగ అవకాశాలను పొందేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రవి కుమార్, ఈ.సి.ఈ విభాగ అధిపతి డాక్టర్ జి. సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన పెంచే కార్యక్రమాలను విభాగం తరపున మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ విభాగ ఫ్యాకల్టీ సభ్యులు కే.శ్రీకాంత్,షేక్ మస్తాన్ వలి, ఐ.రామకోటేశ్వరరావు, కిషోర్ కృష్ణ పాల్గొన్నారు. వర్క్ షాప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని కల్పించిన కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆక్స్ ఫర్డ్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, మార్చి 8**

పట్టణంలోని పామూరు రోడ్ నందు గల బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, జూనియర్ కాలేజ్ ల మహిళా సిబ్బంది పాల్గొని యాజమాన్య సిబ్బంది సమక్షంలో కేక్ ను కట్ చేశారు. అనంతరం వారికి యాజమాన్యం తరపున బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ సృష్టికి మూలమైన స్త్రీ ని ఒకప్పుడు వంటింటి కుందేలుగా చూశారు. కానీ ఇప్పుడు అంతరిక్షపు అంచులను తాకి వస్తుందన్నారు. అలాగే పురుషుడే బలవంతుడని స్త్రీ బలహీనురాలని అనుకునే రోజులు ఎప్పుడో పోయాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలు శక్తికి ప్రతిరూపాలు

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**లింగసముద్రం పెన్ పవర్, మార్చి 8 :**

లింగసముద్రం మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏపీఎం సింహాద్రి ఆధ్వర్యంలో ఘనంగా శనివారం మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు శక్తికి ప్రతిరూపాలని ఎక్కడకు స్త్రీలు కు స్వేచ్ఛ సమానత్వం గౌరవం లభిస్తుందో ఆ సమాజంలో అన్ని రంగాల్లో విలసిల్లుతుందని ప్రతి మహిళ తన కుటుంబంలో ప్రతి ఒక్కరును విద్యావంతులుగా తీర్చిదిద్దినప్పుడే ఆర్థిక సుస్థిరత సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బాగంగా మండలంలోని వివిద గ్రామాలనుండి వచ్చిన పొదుపు మహిళలకు ఆటలు,పాటలు పోటీలు నిర్వహించి ఎపియం కె సింహాద్రి రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మాలతి సిసి లు మాధవ, నారాయణమ్మ మాధవరావు అకౌంటెంట్ అర్చన విఒఎ లు పోల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఇంకొల్లులో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో
# ఘనంగా మహిళా దినోత్సవం వేడుక

- ప్రజలకు సేవలు అందించిన మహిళలకు సత్కారం
- ఏలూరి ఉచిత మెగా కంటి శిబిరానికి విశేష స్పందన
- వైద్య శిబిరానికి 364 మంది హాజరు
- శస్త్ర చికిత్సకు 159 మందికి రిఫర్
- మహిళా అభ్యున్నతికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి
- కంటి వైద్య శిబిరంలో పలువురు వక్తలు






**ఇంకొల్లు,పెన్ పవర్,మార్చ్ 08**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఇంకొల్లు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఇంకొల్లు జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు గ్రామపంచాయతీ కార్మికులకు, మహిళా పోలీసులు, అంగన్వాడి సూపర్వైజర్లకు పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వివిధ రకాల వంటలు, స్నాక్స్ .. ఏర్పాటు చేశారు. వాటి వల్ల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ ఆకట్టుకుంది.




**కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన...**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం 8 గంటలను మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగింది. వైద్య శిబిరానికి మొత్తం 364 మంది హాజరు కాగా 159 మందిని కంటి శస్త్ర చికిత్సకు వైద్యులు రైఫర్ చేశారు. ఈరోజు 54 మంది శస్త్ర చికిత్సకు వెళ్లారు.క్యాంపుకు హాజరైన మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక ఓపికౌంటర్లు ఏర్పాటు చేశారు. పురుషులకు మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపులో ప్రత్యేక వైద్య బృందం రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్యురాలు అనూష కంటి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు,మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తూ కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని బాధ్యతగా తీసుకొని క్రమం తప్పకుండా ప్రతి నెల కంటి వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని



మహిళల కోసం ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమాజం పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరికి కంటి వైద్య శిబిరం ద్వారా సేవలందిస్తూ కంటి వెలుగు ప్రదాతగా ఎమ్మెల్యే ఏలూరి నిలిచాడన్నారు. లక్ష మందికి కంటి శస్త్ర చికిత్సలు అందించేలా క్యాంపులు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పొద వీరయ్య, పాలేరు రామకృష్ణ, వీరగంధం ఆంజనేయులు, డాక్టర్ శ్యామ్, కొల్లూరి శివాజీ, రఫీ, మార్క్, గ్యాస్ శీను, బేతపూడి సురేష్,రమేష్, బెల్లం సాంబయ్య, భాస్కర్, కిషోర్, ఆడుసుమల్లి కృష్ణ, దేవతోటి నాగరాజు, హనుమయ్య, శ్రీనివాసరావు, గుంజు వెంకట్రావు, చిలుకూరి శ్రీనివాసరావు, సీతారామయ్య, శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు సంధ్య, రాజ్యలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి రమణయ్య ఎస్సై సురేష్ లు పలువురు మహిళలను శాలువాలతో సత్కరించారు.

## డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన లశాస్త్ర సాంకేతిక కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎంతో ఘనంగా జరిగింది








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 8:**

ఈ సందర్భంగా మహిళల యొక్క గొప్పదనాన్ని స్మరించుకుంటూ ఆ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ గారు ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది అని తల్లి మొదలు చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో పాత్రలు, బాధ్యతలను ఆమె అనుభూకగా చేయగలదు అని ప్రతి వ్యక్తి యొక్క విజయం వెనుక ఒక మహిళ ఉంటుంది అని తెలిపారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో ఆ కళాశాల విద్యార్థులు నృత్యం, పాటలు మరియు నాటక ప్రదర్శన ద్వారా స్త్రీ యొక్క గొప్పదనాన్ని చాటి చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మహిళా విద్యార్థులకు మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు ఆ కార్యక్రమంలో అందరూ ఎంతో ఉత్సాహంగా పాలు పంచుకున్నారు. గెలిచిన మహిళలకు బహుమతులు మరియు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. డాక్టర్ బ్లేస్సి సాగర్ ఎన్ఎస్ఎస్ అధికారి మరియు ఈ గౌతమి ఓఎస్ఏ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. హెచ్. సోమేశ్వర రావు డాక్టర్ వై అరుణ కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ బి సునీత, ఎం లక్ష్మీ లావణ్య, టీచింగ్ అసోసియేట్స్ వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై. ఫణీంద్ర కుమార్ష్మ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి పద్మ, తదితర బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పన్ను వసూలు వేగవంతం చేయాలి...

### మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీ హరి బాబు

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 8:**

పన్నుల వసూలు వేగవంతం చేయాలని, నెలాఖరు నాటికి 100శాతం పన్నులు వసూలు చేసేందుకు సిబ్బంది, అధికారులు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు సూచనల మేరకు.శనివారం నాడు సెలవు దినం అయిన కానీ రెవెన్యూశాఖ అధికారులు,అర్ఐలు , సచివాలయల అడ్మిన్ లు పట్టణంలో పన్నుల వసూళ్ల కార్యక్రమం నిర్వహించారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 8:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బాపట్ల రవాణా శాఖ వాహన తనిఖీ అధికారిణి శ్రీమతి ఎన్. ప్రసన్న కుమారి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు సెక్రటరీ మానం నాగేశ్వరరావు జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. నాగ సతీష్ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్. ఎన్. రమాదేవి మరియు సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మహిళలు అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారు, వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత" అని అన్నారు. మానం. నాగేశ్వరరావు మాట్లాడుతూ, "మహిళల శక్తి సామర్థ్యాలను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పించాలి" అని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి శ్రీమతి ఎన్. ప్రసన్న కుమారి తన ప్రసంగంలో సమాజంలో ఒక మహిళగా తాను ఎదుర్కొన్న అనుభవాలను వివరించారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి. ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాల అని స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. డాక్టర్ సి. హెచ్. నాగ సతీష్ కుమార్ మాట్లాడుతూ కళాశాల మహిళా విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తుంది అని హామీ ఇచ్చారు. డాక్టర్. ఎన్ రమాదేవి మాట్లాడుతూ మహిళలు సమాజానికి వెన్నెముక వంటివారు. వారిని గౌరవించడం మన సంస్కృతి" అని అన్నారు. ఈ వేడుకలకు కళాశాలలోని ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ మారుతీ దేవి ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ లక్ష్మి లలిత గారు ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి వై. శృతి డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మహిళ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి బహుమతులు అందజేశారు ప్రొ సిహెచ్ మారుతీ దేవి కన్వీనర్ ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల.

## ఇంకొల్లు ఎస్సై ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**ఇంకొల్లు,పెన్ పవర్,మార్చ్ 08**

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఇంకొల్లు గ్రామంలో శనివారం జరిగాయి. మహిళా పోలీస్ సిబ్బందిని ఇంకొల్లు ఎస్సై సురేష్ ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్త్రీ, పురుషులు సమానమే.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేశారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని మహిళలు లేనిదే సమాజం లేదని ఇంకొల్లు ఎస్సై హితువు పలికారు.



# డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో తెలుగు మహిళల్ని పురుషులకు సమానంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది : మాజీమంత్రి ప్రత్తిపాటి

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 8:**

చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్స్ లో ఎక్కువ మంది మహిళలు ఉండటం గర్వించాల్సిన విషయమని, సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, పేరుపేరునా మహిళలకు అభినందనలు తెలియచేస్తున్నానని మాజీమంత్రి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్స్ గా గతంలో 8 మంది గెలిస్తే, వారిలో 7 గురు మహిళలే ఉన్నారని, అందరూ కూడా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించేవారే కావడం సంతోషించాల్సిన విషయమన్నారు. పురుషులతో సమానంగా అన్ని సాధించాలనే సత్సంకల్పంతో రాష్ట్ర మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగుతున్నారని, వారిని అమితంగా గౌరవించే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పుల్లారావు తెలిపారు. ఆయన ముందుచూపుతో ఆలోచించి డ్వాక్రాసంఘాలు ఏర్పాటుచేసి, కుటుంబాలే మహిళలపై ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చారని మాజీమంత్రి చెప్పారు. దేశం గర్వించే స్థాయిలో ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా మహిళలు తమ పనితీరుతో ముందుకు సాగుతున్నారన్నారు. మహిళల్ని ఆర్థికంగా, సామాజికంగా అగ్రస్థానంలో నిలిపేలా, పారిశ్రామికవేత్తులగా వారు ఎదిగేలా చంద్రబాబు ఎంతో చొరవ తీసుకున్నారన్నారు. తెలుగు యువతులు ఐటీ సహా, అన్ని రంగాల్లో ప్రపంచస్థాయిలో రాణించడానికి



కారణం చంద్రబాబు దూరదృష్టేనన్నారు. డ్వాక్రా మహిళలు తమ ఉత్పత్తుల్ని ఆన్ లైన్లో విక్రయించే కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించడం అభినందించాల్సిన విషయమన్నారు. చంద్రబాబు ఆలోచనలే రాష్ట్రానికి పెద్ద పెట్టుబడి అని, ఆయన పాలనకు మోదీ సహాయసహకారాలు లభించడం, పవన్ కల్యాణ్ చేదోడుగా నిలవడం రాష్ట్రానికి శుభసూచకమన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా డ్వాక్రా గ్రూపుల్ని ప్రోత్సహిస్తున్నామని, డ్వాక్రామహిళలు కూడా రాష్ట్రాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ సందర్భంగా డ్వాక్రా బజార్ లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ జంగా కృష్ణమూర్తి, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రసాన్ని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, కాన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడి తహశీల్దార్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్



**పెన్ పవర్ కారంపూడి మార్చి 8:**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో సోమవారం నుంచి తహశీల్దార్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కారంపూడి తహశీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా మండల స్థాయి అధికారులు అందరూ తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని చెప్పారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ జరుగుతుందని తెలిపారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# మహిళలే సమాజానికి వెన్నెముక

## జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 8:**

సమాజానికి వెన్నుము క లాంటి వారిని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల,గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం రేపల్లె పట్టణంలోని ఎం.సీ.ఏ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి మాట్లాడు తూఅమెరికాలో 15వేల మంది మహిళలు కొన్ని నెలల పాటు పోరాడిన ఫలితంగా మహిళలలు మార్చి 8వ తేదీని మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. మహిళలు పురుషుల కంటే దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని బాగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. మహిళలు పొలంపనులు చేసుకునే స్థాయి నుండి కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వివక్షత లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో పనిచేస్తు న్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసు కుంటున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నవంబర్ నుండి 80 లక్షల మంది మహిళలకు 35 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించడానికి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియ జేశారు.రాష్ట్రం లోదీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నా మన్నారు. సంవత్సరానికి మూడు ఉచితం గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 9వేల కోట్ల రూపాయలతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే అన్న క్యాంటీన్లు, దీపం పథకాలను, పెన్షన్లు కార్యక్రమాలను



విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి భార్య భువనేశ్వరి అధైర్య పడకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చెప్పడానికి ఎప్పుడు ఇంటి నుండి బయటకు రాని ఆమె బయటికి వచ్చి ప్రజల సహకార%ళి%తో పోరాటాలు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. భువనేశ్వరి అమ్మకు తోడుగా వేలాది మంది ప్రజలు గ్రామలు,పట్టణాల నుండి సహకారం అందించి ఆమెకు తోడుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసంనారా చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. సమాజానికి మహిళలు అపారమైన సేవలు అందించారని వారిని ప్రతిరోజు గౌరవించాల ని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 592 స్వయం సహాయక సంఘాలకు 13.6 కోట్ల రూపాయల మెగా చెక్కును రాష్ట్ర మంత్రులు మహిళలకు పంపిణీ చేశారు. పీ.ఎం.ఈ.జీ.పి కార్యక్రమం క్రింద 75 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 95 లక్షల రూపాయల చెక్కునుమహిళలకు మంత్రులు అందజేశారు. రేపల్లె మెప్మా ద్వారా 169 స్వయం సహాయక సంఘాలకు 13.5 కోట్ల రూపాయల చెక్కును మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది మహిళలను రాష్ట్ర మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, నెడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాల రావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖష్ జైన్, రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు త్యాగమూర్తులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 8**

మహిళల త్యాగాలు నిరుపమానమైనవి. అవయవ దానం కోసం మహిళా దినోత్సవం రోజు మహిళలు ముందుకు రావడం శ్లాఘనీయం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ చెప్పారు. శనివారం రామకృష్ణాపురంలోని పిఎస్ కె నర్సింగ్ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవయవదానం కోసం ముందుకు వచ్చిన మహిళలు పి ఎస్ కె విద్యాసంస్థల కార్యదర్శి పేర్లి సంపత్ కుమారి, మరుప్రోలువారిపాలెం ఉన్నత పాఠశాల హె చ్ మ్ అమిరిసెట్టి రమాదేవి లను ఆమె సత్కరించారు. సభకు బాపట్ల జిల్లా అవయవదాతల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే సిద్ధార్థ అధ్యక్షత వహిస్తూ, అవయవ,శరీర దానం కోసం మరింతమంది మహిళ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, పి ఎస్ కే విద్యాసంస్థల కరస్పాండెంట్ పేర్లి సునీల్ కుమార్, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





## పలు వార్డులను సందర్శించిన
# కమిషనర్ రఘునాథ్ రెడ్డి



**పెన్ పవర్పవర్ బ్యూరో బాపట్ల మార్చి 8:**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. పటేల్ నగర్ మొదటి లైను వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసిన ఆయన, రోజువారి నిర్వహించే పారిశుధ్య పనులను గురించి నేరుగా వారినే అడిగి వివరాలు తెలుసుకున్నారు. కేటాయించిన వార్డు పరిసరాలు ఎప్పుడు కూడా శుభ్రంగా ఉండాలని వారికి సూచించారు. విధుల నందు అశ్రద్ధ వహించకూడదని ఆదేశించారు. పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవలసిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లు వారితో చర్చించారు. దోమల బెడద ఎక్కువగా ఉన్నందున డ్రైనేజీ పూడిక తీత పనులను నిత్యం చేపట్టాలన్నారు. ఆయిల్ బాల్స్ ను తప్పక డ్రైనేజీల నందు ఉంచాలన్నారు. పట్టణంలో అధికంగా సంచరిస్తున్న కోతుల సమస్యను గుర్తించిన కమిషనర్ కోతులు పట్టే వారిని ప్రత్యేకంగా పిలిపించిన మీద విజయలక్ష్మి పురం ఏరియా నందు ఏర్పాటుచేసిన బోనులను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరలోనే కోతులను పట్టి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూస్తామన్నారు. పట్టణంలో త్రాగునీటి సరఫరా తీరును 29వ వార్డు దర్శి పెద్ద మస్తాన్ నగర్ మరియు బెస్త పాలెం నందు పర్యటించి ప్రజల వద్దకే వెళ్లి నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా విషయంలో ఎవరు కూడాను ఆలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు.ప్రధాన సమస్యగా ఉన్న పైపులైను లీకేజీ పనులను స్వయంగా పరిశీలించారు. లీకేజీ పనులను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పర్యవేక్షించి పూర్తి చేయాలని మునిసిపల్ ఇంజనీర్ వారిని ఆదేశించారు. గౌరవ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన %ఆ%4 సర్వేను వార్డుల నందు తిరిగి పరిశీలించారు. సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే తీరును గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. జమ్ములపాలెం రోడ్డు లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆయన బయో మైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. సూర్యలంక రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించి. అక్కడ సిబ్బంది కొన్ని. సూచనలు చేశారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## అప్పుల బాధతో మృతి చెందిన కుటుంభానికి టిడిపి నేతలు ఆర్థిక సాయం



**కారంపూడి పెన్ పవర మార్చి 8**

కారంపూడి పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ పెనుగొండ్ల బ్రహ్మయ్య తండ్రి పున్నయ్య. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే.విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు శనివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సాయంగా ఇరవైవేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్ లో కూడా అన్ని విధాలుగా ఆ కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటాం అని చెప్పి వారికి భరోసాగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోటి సత్యం ,జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము,మాజీ కో ఆప్షన్ సభ్యులు తండా మస్తాన్ జానీ, కాపు సంఘం నాయకులు బొమ్మిన శేషగిరిరావు. తోట నరసింహారావు గారు. పలిశెట్టి రాఘవ. పెనుగొండ్ల పరబ్రహ్మం. శ్రీనివాసరావు. నామాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు పథకం... జిల్లాకే పరిమితం

**నెల్లూరు, మార్చి 8, పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో నెగెటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నేలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి 9 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. మే నెలలో ఒక కుటుంబం లో ఎంతమంది అమ్మాయిలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయిలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.

## 8 కోట్లతో షర్మిల బెజవాడలో ఇల్లు

**విజయవాడ మార్చి 8, పెన్ పవర్:** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇకపై ఆంధ్రప్రదేశ్ నుంచే పార్టీ కార్యక్రమాలు నడిపించనున్నారు. దాని కోసం విజయవాడలో ఇంటిని కొనుగోలు చేశారు. "ఆమె పూర్తిగా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు క్యాడర్‌కు అందుబాటులో లేరు" అంటూ ప్రత్యర్థుల చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టారు. ఇకపై పూర్తిగా విజయవాడలోనే ఉంటూ రాజకీయాలలు చేయబోతున్నారు. వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన నాటి నుంచి విజయవాడలో తగిన నివాసం కోసం వెతుకుతున్నారు. అయితే అటు ఆమె కుటుంబం నివాసం ఉండడంతోపాటు పార్టీ ముఖ్యులను కలిసేందుకు వీలుగా ఉండే ఇల్లు దొరకడం కష్టమైంది. చివరికి పోరంకి రోడ్‌లో కామినేని హాస్పిటల్ సమీపంలో ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లాను షర్మిల కొనుగోలు చేశారు. అటు సెక్యూరిటీ పరంగానూ కూడా ఇది ఎలాంటి ఇబ్బంది లేదని షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఇల్లు షర్మిలకు చాలా బాగా నచ్చిందని అంటున్నారు. ఈ డూప్లెక్స్ విల్లా నుంచే ఇకపై షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల జోరు పెంచబోతున్నారు. త్వరలోనే హైదరాబాద్ నుంచి విజయవాడకు మకాం మార్చేయనున్నారు షర్మిల. ఈ విల్లాను ఎనిమిది కోట్లు ఖర్చు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై షర్మిల దృష్టి పెట్టారు. ఒకవైపు కూటమి, రెండోవైపు వైసీపీ ఉన్నప్పటికీ రెండూ కేంద్రంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నాయి. కాబట్టి వాటికి ఒక ఆల్టర్నేటివ్‌గా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలనేది షర్మిల ఆలోచనగా ఉంది. అందుకే రెండు పార్టీలపై వీలుచిక్కినప్పుడల్లా ఫైర్ అవుతూ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు యత్నిస్తున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చే నాయకులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు షర్మిల. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలపై విశ్వాసం ఉంచిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఉగాది తర్వాత విజయవాడ నుంచే రాజకీయం నడపడానికి షర్మిల రెడీ అవుతున్నారు. షర్మిల విజయవాడలో ఉండకుండా అతిథిలా వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నేరుగా మీడియా ముందుకు రాకపోయిన గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయ. పార్టీలో ప్రత్యర్థులుగా ఉంటూ చేస్తున్న దుష్ప్రచారానికి కూడా షర్మిల చెక్ పెట్టేస్తున్నారు. అందుకే విజయవాడకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటి వరకు అన్న జగన్‌పై మాత్రమే పోరాడుతూ వచ్చారు షర్మిల. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కూడా ఫోకస్ చేయాలని భావిస్తున్నారట. ఎన్నికల హామీలు అమలు విషయంలో ప్రశ్నిస్తున్నారు. స్వరాన్ని పెంచుతున్నారు. రెండు ప్రభుత్వాల వల్ల ప్రజలకు మేలు జరిగింది లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అంటకాగినా ప్రయోజనం శూన్యమనేలా విమర్శలు చేస్తున్నారు. దీన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పోరాట పంథా ఎంచుకోనున్నారు

## స్పేస్ ఎక్స్‌కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్..

**ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్**

**న్యూఢిల్లీ, మార్చి 8, పెన్ పవర్:** ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమిదో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్‌లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్‌షిప్?7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్‌షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్‌ఎన్?15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్‌గా పేరొందిన స్టార్‌షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్?ఎ రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్‌ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్‌ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు.విఫలమైనప్పటికీ, స్పేస్‌ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది.తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.


# చంద్రబాబు మాటల్లో అంత అర్థమా

# లోకేశ్ కు బాధ్యతలేనా



**విజయవాడ, మార్చి 8, పెన్ పవర్:** ఒక్కోసారి నేతల నుంచి వచ్చే మాటలకు అర్థాలు వేరుగా ఉంటాయి. అనుకోకుండా వచ్చినా అవి కొన్నిసార్లు నిజమవుతాయి. అదే సమయంలో తమకంటూ నేతలకు ఒక స్పష్టత ఉంటుంది. అందుకే రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతలు ఏం మాట్లాడినా అందులో గూఢార్థాలు దాగి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ సభలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు చేసిన కామెంట్స్ పైనే నేడు పార్టీలోనూ, రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఈ సమాశంలో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత దగ్గుబాటి, చంద్రబాబు నాయుడు కలసి ఒకే వేదికను పంచుకున్నారు. దగ్గుబాటి పుస్తకావిష్కరణ సభలో... తొలుత విశాఖలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తనకు, చంద్రబాబు కు మధ్య వైరం ఉందని అందరూ అనుకుంటారని, అందులో వాస్తవం ఉందని, అలాగని జీవితాంతం వైరంతోనే ఉండాలా? అని ప్రశ్నించారు. ఎల్లకాలం పరుషంగా ఉండాలా? అంటూ ఆయన అన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుని ఆనందంగా ఉన్నానన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇద్దరం కలసి మెలసి ఉండటమే అందరికీ కావాల్సిందన్నారు. తన పుస్తకావిష్కరణకు పిలిచిన వెంటనే చంద్రబాబు రావడం సంతోషంగా ఉందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. తాను కుటుంబంతో ఉల్లాసంగా గడుపుతున్నానని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనను కలసి నప్పుడు తాను ఆయనను అడిగానని, ఎలా టైం పాస్ అవుతుందని తాను అడిగానని అన్నారు. రాజకీయం నుంచి తప్పుకున్న తర్వాత ఎలా కాలం గడుస్తుందని ప్రశ్నించానన్నారు. తనకు కూడా ఆ పరిస్థితి వస్తే ఎలా? అని ఆలోచించి ముందుగా ప్లాన్ చేసుకోవాలని ఆయనను ఈ విషయం అడగాల్సి వచ్చిందని అన్నారు. అయితే అందుకు తాను ఆనందంగా ఉండటానికి చాలా విషయాలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు చెప్పారని, ఇక తనకు కూడా ధైర్యం కలిగిందని అన్నారు.సాధారణంగా రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నా జనంలో ఉండటమే మేలని, దానికి విశ్రాంతి ఉండదన్న చంద్రబాబు నాయుడు ఏ రాజకీయ నేతకైనా ఎప్పటికైనా రిటైర్ మెంట్ తప్పదని, అదే సమయంలో ప్రజాసేవకు విశ్రాంతి తీసుకోవాల్సిన పనిలేదని అందుకు వెంకయ్యనాయుడు నిదర్శనమని తెలిపారు. అన్న చర్చ నాయకుల్లో మొదలయింది. చంద్రబాబు నాయుడు ఏడు పదులు వయసు దాటినా నేటికీ ఉల్లాసంగా ఉంటారు. ఆయన ఫిట్ నెస్ తో మరో దశాబ్దకాలం పాటు రాజకీయం చేసే వీలుంది. అయితే తనయుడికి బాధ్యతలను అప్పగించాలనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారా? లేక అన్యాపదేశంగా ఆయన నోటి నుంచి వచ్చాయా? అన్నది మాత్రం తెలియకున్నా ఇప్పుడు టీడీపీతో పాటు మిగిలిన సోషల్ మీడియాల్లో ఈ మాటలు వైరల్ గా మారాయి. చంద్రబాబు మరో మూడు దశాబ్దాల పాటు పార్టీకి, రాష్ట్రానికి సేవలందించాలని నేతలు కోరుకుంటున్నారు. మరి చంద్రబాబు ఈ మాట ఎందుకన్నారన్నది మాత్రం పార్టీ నేతల్లో కొంత చర్చ జరుగుతూనే ఉంది. ఇప్పటికే పార్టీ బాధ్యతలను నారా లోకేశ్ అంతా తానే అయి చూసుకుంటున్నారు. దీంతో కావాలనే అన్నారని కొందరు పోస్టులు పెడుతున్నారు.

# చంద్రబాబు ఇలా... జగన్ అలా





**తిరుపతి, మార్చి 8, పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భావిస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరోపణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు.

ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు.అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది.

**షర్మిల ట్రాప్ లో విజయమ్మ**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్. కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సిఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.షర్మిల తీరు తో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు.తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు.ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారని జగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్ పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్. మరి వారి వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి

## 27 రూపాయిలు ఎక్కువకు అమ్మినందుకు .27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా

**రాజమండ్రి, మార్చి 8, పెన్ పవర్:** ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరిస్తుంటారు అధికారులు. ఈ క్రమంలో అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించిన హోటల్ యాజమాన్యానికి ఏకంగా రూ.27 లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు ఉత్పత్తులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు తమ హక్కులు తెలుసుకుని న్యాయం కోసం ప్రశ్నించాలని అధికారులు సూచించారు.కుసుమ కళ్యాణ్ అనే వ్యక్తి హైదరాబాద్ ట్యూలిప్స్ గ్రాండ్ హోటల్ లో ఇటీవల 3 వాటర్ బాటిల్స్ కొన్నారు. వాస్తవానికి ఒక్కో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 కాగా, మూడు వాటర్ బాటిల్స్ ధర రూ.60 అవుతుంది. కానీ హోటల్ సిబ్బంది కస్టమర్ నుంచి అధికంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే 27 రూపాయలు అదనంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించడంపై కస్టమర కుసుమ కళ్యాణ్ కాకినాడలో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. హోటల్ హైదరాబాదులో ఉన్న వినియోగదారుడు తన ప్రాంతం కాకినాడ కనుక, ఎక్కడైనా కేసులు వేయవచ్చు అని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ సభ్యురాలు సుశి తెలిపారు. ఒక్కో వాటర్ బాటిల్ నిర్ణీత రుసుము రూ.20 కాగా, కస్టమర్ నుంచి 29 రూపాయలు .. మొత్తం మూడు బాటిల్స్ కు రూ.87 తీసుకున్నారు హోటల్ సిబ్బంది. రూ.27 అదనగా తీసుకున్నారని.. ఇది అన్యాయమని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని హోటల్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదని అధికారిణి సుశి తెలిపారు. దాంతో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న హోటల్ మేనేజ్ మెంట్‌కు రూ.27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. 25 లక్షలు తెలంగాణ సీఎం సహాయ నిధికి, వినియోగదారుడికి 25000, హోటల్ యజమాన్యం కోర్టుకి 2000 చెల్లించాలని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి, మెంబర్ సుశి ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగినా వినియోగదారుడు కాకినాడకు చెందిన వ్యక్తి కనుక ఇక్కడ ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో అయినా ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రశ్నించేతత్వం లేకపోతే నష్టం జరుగుతుంది. ఇలాంటి జడ్జిమెంట్ ద్వారా ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు జరిగే అవకాశం ఉంటుంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఏది విక్రయించినా నేరమే అవుతుంది. అందుకే మేం నోటీసులు జారీ చేశాం. మీడియా ద్వారా విషయం చెబితే అందరికీ తమకు జరుగుతున్న అన్యాయం గురించి అవగాహనా వస్తుంది. వేగంగా మూడు నెలల్లో వినియోగదారుల సమస్య పరిష్కరించాలని కన్జ్యూమర్ ఫోరమ్ యాక్ట్ లో ఉంటుంది. మేం జడ్జిలం కాదు. కానీ మాకు ఉన్న అధికారంతో వినియోగదారుల సమస్యను పరిష్కరిస్తాం.' అని ఫోరమ్ అధికారిణి సుశి తెలిపారు.కుసుమ కళ్యాణ్ అనే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ హైదరాబాద్ లో హోటల్ ట్యులిప్ గ్రాండ్ లో ఫ్రెండ్స్ తో కలిసి భోజనం చేశాడు. అధిక ధరలకు విక్రయంచడాన్ని ప్రశ్నిస్తే యాజమాన్యం పట్టించుకోలేదని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి తెలిపారు. గతంలో పలు రాష్ట్రాల్లోనూ ఇలాంటి కేసులు నమోదయ్యాయని, ఒక్క రూపాయి కంటే అధికంగా వసూలు చేసినా.. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు.

## ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ టెన్షన్..
# ప్రాక్టీస్ చేస్తుండగా కోహ్లీకి గాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు ముందు టీమిండియాకు బ్యాడ్ న్యూస్. స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ చేస్తూ గాయపడ్డట్టు సమాచారం. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో నెట్ సెషన్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు కోహ్లీకి స్వల్ప గాయాలయ్యాయట. నెట్స్‌లో ఫాస్ట్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న సమయంలో కోహ్లీ మోకాలికి గాయమైంది. దీంతో కోహ్లీ వెంటనే ప్రాక్టీస్ సెషన్ ఆపేసినట్టు సమాచారం. ఫైనల్ కు ఒక రోజు ముందు కోహ్లీకి గాయపడడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. గాయం అయిన వెంటనే ఫిజియో మోకాలికి స్ప్రే చల్లారు. దెబ్బ తగిలిన చోటు కట్టు కట్టారు. దీంతో కోహ్లీ వెంటనే ప్రాక్టీస్ సెషన్ ఆపేసినట్టు సమాచారం. నివేదికల ప్రకారం కోహ్లీకి స్వల్ప గాయమైనట్టు తెలుస్తుంది. గాయం తర్వాత కోహ్లీకి కొద్దిగా నొప్పి అనిపించినా ఆ తర్వాత ఎలాంటి ఇబ్బంది లేకుండా కనిపించాడని తెలుస్తుంది. భారత కోచింగ్ సిబ్బంది కోహ్లీ గాయం తీవ్రమైనది కాదని.. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయానికి పూర్తి ఫిట్ గా ఉంటాడని స్పష్టం చేశారు. ఒకవేళ కోహ్లీ గాయం కారణంగా మ్యాచ్ ఆడకపోతే విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. కోహ్లీ మ్యాచ్ కు అందుబాటులో లేకపోతే అతని స్థానంలో రిషబ్ పంత్ తుది జట్టులోకి వస్తాడు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కోహ్లీ తన హవా చూపిస్తున్నాడు. నాలుగు మ్యాచ్ ల్లో 72.33 సగటుతో 217 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లోద నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. వీటిలో పాకిస్థాన్ పై చేసిన సెంచరీతో పాటు సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై చేసిన 84 పరుగుల మ్యాచ్ విన్నింగ్ నాక్ ఉంది. ఫైనల్లోనూ కోహ్లీపై భారీ అంచనాలు ఉన్నాయి. దుబాయ్ వేదికగా

ఆదివారం (మార్చి 9) భారత్, న్యూజిలాండ్ మధ్య ఫైనల్ జరగనుంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కోసం ఇరు జట్లతో పాటు క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ మ్యాచ్ లో ఇండియా క్లియర్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. ఏ జట్టు గెలిచినా వారికి రెండో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ అవుతుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు జరుగుతుంది. టాస్ 2:00 గంటలకు వేస్తారు. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్%-%18, జియో హాట్‌స్టార్‌లో లైవ్ ప్రసారమవుతుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్.. విండీస్ విధ్వంసకర ఓపెనర్ రికార్డ్‌పై కోహ్లీ గురి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రతి మ్యాచ్ లో ఏదో రికార్డ్ బ్రేక్ చేస్తూనే ఉంటాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలోనూ దుమ్ము లేపుతున్నాడు. నాలుగు మ్యాచ్ ల్లో 72.33 సగటుతో 217 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఫైనల్ మ్యాచ్ కు ముందు అతను మరో రెండు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకునేందుకు సిద్ధమయ్యాడు. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) న్యూజిలాండ్ తో జరగనున్న మెగా ఫైనల్లో కోహ్లీ 55 పరుగులు చేస్తే ఏ రికార్డ్స్ బద్ధలవుతాయో ఇప్పుడు చూద్దాం.

**ఛాంపియన్స్ ట్రోఫీలోకి అత్యధిక పరుగులు:**
ఛాంపియన్స్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 17 మ్యాచ్ ల్లో 746 పరుగులు చేశాడు. ఆదివారం న్యూజిలాండ్‌తో జరగబోయే మ్యాచ్‌లో కోహ్లీ 46 పరుగులు చేస్తే.. ఈ టోర్నమెంట్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలుస్తాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ 17 మ్యాచ్‌లు ఆడి 791 పరుగులు చేసి టాప్ ఉన్నాడు. కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. బహుశా కోహ్లీకి ఇదే చివరి ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ కావొచ్చు.

**సచిన్ తర్వాత స్థానం:**
వన్డేల్లో ఇటీవలే ఫాస్టెస్ట్ 14000 పరుగులు పూర్తి చేసుకొని రికార్డ్ సృష్టించిన కోహ్లీ.. కివీస్ తో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో సంగక్కర రికార్డ్ బ్రేక్ చేసేందుకు సిద్ధమయ్యాడు. మరో 55 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో సంగక్కరకు అధిగమించి సచిన్ తర్వాత రెండో స్థానానికి చేరుకుంటాడు. ప్రస్తుతం 301 వన్డేల్లో కోహ్లీ 14,180 పరుగులు చేయగా.. సంగక్కర 14234 పరుగులు చేశాడు. ఓవరాల్ గా ఈ లిస్ట్ లో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ 18426 పరుగులతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం కోహ్లీ ఉన్న ఫామ్ కు ఈ రికార్డ్స్ బ్రేక్ చేయడం పెద్ద కష్టం కాకపోవచ్చు. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు ఇన్నింగ్స్ లో కోహ్లీ ఖాతాలో పాకిస్థాన్ పై చేసిన సెంచరీతో పాటు సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై చేసిన 84 పరుగుల మ్యాచ్ విన్నింగ్ నాక్ ఉంది. ఫైనల్లో విరాట్ అత్యధిక ఝరుగులు చేసిన ఆటగాడిగా గోల్డెన్ బ్యాట్ గెలుచుకునే అవకాశాలు కూడా ఉన్నాయి.

# ఆరో స్థానంలో రాహుల్ బ్యాటింగ్.. టీమిండియా బ్యాటింగ్ కోచ్ ఏమన్నాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ప్రస్తుతం జరుగుతన్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాహుల్ లాంటి అద్భుత ప్రతిభ గల ఆటగాడిని ఆరో స్థానంలో బ్యాటింగ్ కు పంపడంపై హెడ్ కోచ్ గంభీర్ తో పాటు జట్టు యాజమాన్యంపై తీవ్ర విమర్శలొచ్చాయి. ముఖ్యంగా రాహుల్ కంటే ముందు అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ కు దిగడం ఆశ్చర్యానికి గురి చేసింది. జట్టు విజయాల కోసం రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ ను మార్చి అతని కెరీర్ ను నాశనం చేస్తున్నారని నెటిజన్స్ అంటున్నారు. బ్యాటింగ్ లో ఇలా మార్పులు చేయడం రాహుల్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే రాహుల్ కు ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ చెప్పాడు. రాహుల్ ప్రతిభను హైలెట్ చేస్తూ ప్రశంసల వర్షం కురిపించాడు. " రాహుల్ ఓపెనింగ్ చేయగలడు. నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ ఆడగలడు. ఆరో నంబర్ లోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఏ పాత్రలోనైనా అతను త్వరగా అలవాటు పడతాడు. అతనికి మేము ఇచ్చిన పాత్రపై చాలా సంతృప్తికరంగా ఉన్నాడు. రాహల్ పై ఎలాంటి బలవంతం లేదు". అని టీమిండియా బ్యాటింగ్ కోచ్ ఫైనల్ కు ముందు తెలిపాడు. వన్డేల్లో రాహుల్ కు ఐదో స్థానంలో సూపర్ రికార్డ్ ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్ లో ఐదో స్థానంలో 50కి పైగా యావరేజ్ ఉంది. అయితే ఏడాది కాలంగా శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ నుండి అతను ఒక స్థానం దిగజారి ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరో స్థానంలో కూడా రాహుల్ అదరగొడుతున్నాడు. ఒత్తిడి సమయంలో కీలక ఇన్నింగ్స్ ఆడుతూ జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఇటీవలే సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయంగా 42 పరుగులు చేసి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.



రుహానీ శర్మ దుస్తులు ఒక సంపూర్ణ షోస్టాపర్

# డైరెక్షన్ మొదలు పెట్టిన హీరోయిన్!



బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన ముద్దుగుమ్మ రాధిక ఆప్టే. సినిమాలతోనే కాకుండా ఈమె వివాదాస్పద అంశాలతో, అందమైన ఫోటో షూట్స్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. వెండితెరపైనే కాకుండా బుల్లితెరపైనా రాధిక ఆప్టే అలరించింది. 2005లో చిన్న పాత్రతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన రాధిక తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. కేవలం ఇండియన్ మూవీస్‌లోనే కాకుండా హాలీవుడ్ సినిమాలు, విదేశీ సినిమాల్లోనూ నటించిన రాధిక ఆప్టే తన కొత్త జర్నీని మొదలు పెట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు అధికారికంగా ప్రకటన చేసింది.తెలుగులో బాలకృష్ణతో లెజెండ్, లయన్ సినిమాల్లో నటించడంతో పాటు కోలీవుడ్‌లో సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలోనూ నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. సినిమాలు, సిరీస్‌లతో రెగ్యులర్‌గా ప్రేక్షకులను అలరిస్తూ, నటిగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రాధిక ఆప్టే దర్శకురాలిగా ఎంట్రీకి సిద్ధం అయింది. ఇప్పటికే ఈమె దర్శకత్వంలో సినిమా ప్రారంభం అయింది. ఈ విషయాన్ని స్వయంగా నిర్మాణ సంస్థ ప్రకటించింది. రాధిక ఆప్టే దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాకు సంబంధించిన వివరాలు బయటకు రాలేదు. కానీ సినిమా అధికారిక ప్రకటన మాత్రం నిర్మాణ సంస్థ నుంచి వచ్చింది.

సినీవీ-సీహెచ్‌డీ బ్యానర్‌లో విక్రమాదిత్య మోత్వానే నిర్మిస్తున్న 'కోట్యా' సినిమాకు రాధిక ఆప్టే దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ అధికారికంగా ధృవీకరించింది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందబోతున్న కోట్యా సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి అయిందని, త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలను వెల్లడిస్తామంటూ చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. మొత్తానికి వివాదాల నటి రాధిక ఆప్టే దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వడం కన్ఫర్మ్ అయింది. మొదటి సినిమానే యాక్షన్ థ్రిల్లర్ సబ్జెక్ట్‌ని ఎంపిక చేసుకోవడం సాహసం అని చెప్పాలి.రాధిక ఆప్టే 2005లో వాహ్! లైఫ్ హెూ తో ఐసి అనే హిందీ సినిమాలో చిన్న పాత్రలో నటించి ప్రేక్షకులకు పరిచయం అయింది. తెలుగులో రక్త చరిత్ర సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో చక్కని నటనతో మెప్పించింది. అంతే కాకుండా తెలుగులో ధోనీ సినిమాలోనూ నటించి ఆకట్టుకుంది. రెగ్యులర్ కమర్షియల్ పాత్రలు మాత్రమే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పలు పాత్రల్లో నటించడం ద్వారా రాధిక ఆప్టే పలు సార్లు నటిగా మంచి పేరును సొంతం చేసుకుంది. గతంలోనే దర్శకురాలిగా సినిమాను చేస్తానంటూ ప్రకటించిన రాధిక ఆప్టే అన్నట్లుగానే దర్శకురాలిగా ఎంట్రీ ఇవ్వబోతుంది. నటిస్తూనే దర్శకత్వం అనేది రెండు పడవల ప్రయాణం వంటిది. మరి ఈ ప్రయాణంను రాధిక ఎలా హ్యాండిల్ చేస్తుంది అనేది చూడాలి.



ఈ చిక్ ఎన్‌సెంబుల్ లో చైత్ర జె ఆచార్ స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com